Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Catering
హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహాగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 248 విశాఖపట్నం, 18 జూలై 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## శేషాపాన్పు అవతారం లో భక్తులకు కనువిందు చేసిన జగన్నాథుడు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ దక్షిణ నియోజక వర్గం పరిధి 35 వార్డు టర్నర్ సత్రం లో జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ జగన్నాథ స్వామి వారి రథయాత్ర మహోత్సవాలలో భాగంగా బుధవారం నాడు జగన్నాథ స్వామి శేషపాన్పు అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా స్వామికి నాద స్వరం, నిత్య పూజ, లలిత సహస్ర నామార్చన, మేలు కొలుపు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ , సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఫెస్టివల్ ఆఫీసర్ కే.శిరీష పర్యవేక్షణలో జగన్నాథ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి.రాజగోపాల రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు.

## మీ పని పూర్తయిన వెంటనే సిస్టమ్స్ లాగౌట్ చేస్తారా..?



దిల్లీ: డిజిటల్ ప్రపంచంలో జీవిస్తోన్న మనం నిత్యం హ్యాకింగ్, సైబర్ మోసాలు, వైరస్ దాడుల గురించి వింటున్నాం. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ అధికారులకు ఓ సూచన చేశారు. పని పూర్తయిన వెంటనే సిస్టమ్స్ లాగౌట్ చేయాలని చెప్పినట్లు ఓ జాతీయ మీడియా కథనం వెల్లడించింది.

"రోజూ పని పూర్తయిన వెంటనే మీ సిస్టమ్స్ లాగౌట్ చేస్తారా..? నేను చేస్తాను. సైబర్ భద్రత విషయంలో ఇది చాలా ముఖ్యం" అని మోదీ హెచ్చరించారు. రోజు చివర్లో అన్ని సిస్టమ్స్ లాగౌట్ అయ్యాయా..?లేదా..? చూసుకొనే పనిని ప్రతీ ఆఫీస్‌లో ఒక వ్యక్తికి అప్పగించాలంటూ సూచించారు. ఇంటికి వెళ్లేప్పుడు తన సిస్టమ్‌ను తానే లాగౌట్ చేసుకుంటానని చెప్పారు. వాటిని ఓపెన్ చేసి ఉంచటం వల్ల సైబర్ దాడుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని అధికారులతో అన్నారు.

ఇటీవల సీనియర్ బ్యూరోక్రాట్లతో జరిగిన సమావేశంలో ప్రధాని ఈ హెచ్చరికలు చేశారు. ఈ మార్చిలో ప్రధాని మోదీతో మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ 'చాయ్ పే చర్చ'లో పాల్గొన్న సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా తాను గేట్స్‌తో సైబర్ భద్రత గురించి చర్చించినట్లు చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ వ్యవస్థలు సైబర్ దాడులకు గురైన నేపథ్యంలో సైబర్ భద్రత కేంద్ర ప్రభుత్వానికి కీలకాంశంగా మారింది. ఇక ఈ సమావేశం అనంతరం కేబినెట్ సెక్రటరీ ఆ దిశగా బ్యూరోక్రాట్లకు రాతపూర్వక

(మిగతా 2లో)

## రైలు పరుగు.. సామాన్యుడి వైపా?



బుల్లెట్ వేగం.. మెరుగైన సదుపాయాలతో ఇతర దేశాల్లో రైళ్లు దూసుకెళుతుంటే.. ఒకప్పుడు 'ఇవి మనకు సాధ్యమేనా?' అన్న ప్రశ్నకు 'వందే భారత్' రైళ్ల రూపంలో సమాధానం దొరికింది. అమృత్ భారత్ పథకం కింద రైల్వేస్టేషన్ల అభివృద్ధీ ఊపందుకుంది. అదే సమయంలో కిక్కిరిసిన రైళ్లు.. వరుస రైలు ప్రమాదాలు మన రైల్వే వ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. దీంతో భద్రత, రైళ్ల సామర్థ్యం పెంపుపై దృష్టి సారించాల్సిన పరిస్థితి నెలకొంది. వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ సర్కారు.. ఈసారి బడ్జెట్‌లో అభివృద్ధికి జై కొడుతుందా? సామాన్యుల సమస్యలపై దృష్టి సారిస్తుందా?

### వరుస ప్రమాదాలు

రైల్వే ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయనుకున్నవేళ గతేడాది ఒడిశాలోని బాలేశ్వర్ సమీపంలో జరిగిన ఘోర రైలు ప్రమాదం రైల్వే చరిత్రలో మాయనిమచ్చగా నిలిచింది. అక్కడికి కొద్ది రోజులకే విజయనగరం దగ్గర మరో ఘటన, తాజాగా పశ్చిమబెంగాల్‌లోని కాంచన్‌జంగ్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురి కావడం.. రైల్వేలో భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ముఖ్యంగా రైళ్లు పరస్పరం ఢీకొట్టకుండా ఉండేందుకు కవచ్ భద్రతా వ్యవస్థను అభివృద్ధి చేసినా.. ఆచరణలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి చందంగా మారింది. దీంతో రైలు ప్రమాదం జరిగిన ప్రతిసారీ ఈ అంశం తెరపైకి వస్తూనే ఉంది. పరిమిత సంఖ్యలో లోకోమోటివ్‌లకే ఈ భద్రతా వ్యవస్థను అమర్చారని, ఇంకా చాలా వాటిలో అమలుపరచాల్సిన అవసరం ఉందని తెలుస్తోంది.

### కిక్కిరిసిన బోగీలు.. వెయిటింగ్ లిస్టులు

దేశంలో అత్యాధునిక సదుపాయాలతో వందే భారత్ రైళ్లు మెరుగైన ప్రయాణ సదుపాయాన్ని అందిస్తుంటే.. మరోవైపు కిక్కిరిసిన రైళ్లకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో ఎప్పటికప్పుడు వైరల్‌గా మారుతున్నాయి. వేసవిలో సరిపడా రైళ్లు లేక పలుచోట్ల స్లీపర్, ఏసీ బోగీలు కూడా జనరల్ టికెట్ ప్రయాణికులతో నిండిపోయిన దృశ్యాలు కనిపించాయి. ప్రస్తుతం రోజుకు 10,700 రైళ్లు ఏటా 700 కోట్ల మందిని గమ్యస్థానానికి చేరుస్తున్నాయి. 2030 నాటికి ఆ సంఖ్య వెయ్యి కోట్లకు చేరే అవకాశం ఉంది. అప్పటికల్లా వెయిటింగ్ లిస్ట్ లేకుండా చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఆ లక్ష్యాన్ని చేరుకోవాలంటే సాధారణ రైళ్లను భారీగా పెంచాల్సి ఉంది. ఈ నేపథ్యంలో రాబోయే రెండేళ్లలో 10 వేల నాన్-ఏసీ కోచ్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ఇటీవల ప్రకటించడం గమనార్హం.

### లోకో పైలట్లపై పని భారం

సరిపడినంతమంది సిబ్బంది లేకపోవడం వల్ల రైల్వే లోకో పైలట్లపై విపరీతమైన పనిభారం ఉంటోందన్న విమర్శలు ఇటీవల వెల్లువెత్తాయి. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కూడా కొందరు లోకో పైలట్లతో ఇటీవల భేటీ అనంతరం ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈనేపథ్యంలో అసిస్టెంట్ లోకో పైలట్ల సంఖ్యను 18 వేలకు పెంచనున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. దీనివల్ల వేతన బిల్లు మరింత భారం కానుంది.

### వేగం తగ్గుతున్న వందే భారత్

సెమీ హైస్పీడ్ రైళ్లుగా పేరుగాంచిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు 2019లో తొలిసారి పట్టాలెక్కాయి. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల మధ్య

(మిగతా 2లో)

## విశాఖపట్నం రేంజ్ డీఐజీ గా బాధ్యతలు స్వీకరించిన గోపీనాథ్ జెట్టి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రం లో జరిగిన ఐపీఎస్ ల బదిలీల్లో భాగంగా విశాఖ రేంజ్ డీఐజీగా గోపీనాథ్ జట్టి రేంజ్ పోలీస్ కార్యాలయంలో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన 2008 ఐపీఎస్ బ్యాచ్ కు చెందినవారు. గోపినాథ్ జట్టి 2010 జనవరి నుండి 2010 సెప్టెంబర్ వరకు విశాఖపట్నం రురల్ జిల్లాలో శిక్షణ అనంతరం 2010 అక్టోబరు నుండి 2011 మార్చి వరకు గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండర్ గాను, 2011 ఏప్రిల్ నుండి 2013 ఏప్రిల్ వరకు ఏఎస్పీ చింతపల్లి గాను, 2013 నుంచి 2014 సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, గుంటూరు గాను, 2014 నుంచి 2016 వరకు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, తిరుపతి గాను, 2016 నుండి 2017 వరకు 6th బెటాలియన్ కమాండెంట్ గాను , 2017 నుండి 2018 సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, కర్నూలు గాను, 2019 నుండి 2022 వరకు టీటీడీ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ , ఏప్రిల్, 2022 నుండి గ్రే హౌండ్స్ డీఐజీ గాను పనిచెయ్యడం జరిగింది. చింత పల్లి సబ్ డివిజన్ ఏఎస్పీ గా విశాఖపట్నం రూరల్ జిల్లాలో పనిచేసిన అనుభవం వలన, విశాఖపట్నం రేంజ్ పై పూర్తి అవగాహన ఉందని తెలిపారు.

ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో రేంజ్ డీఐజీ మాట్లాడుతూ తన పరిధిలోని ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి తమ శాఖ లోని అన్నివిభాగాలలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నేర నియంత్రణకు మరియు శాంతి భద్రతల పరిరక్షణకు తగు చర్యలు తీసుకొని, ప్రాథమిక పోలీసింగ్ (బేసిక్ పోలీసింగ్) అమలు జరిగే విధంగా కృషి చేస్తానని అలాగే ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పోలీస్ స్టేషన్ స్థాయిలో అందరికీ న్యాయం జరిగేలా చేయటమే తన ప్రథమ కర్తవ్యం అని తెలిపారు. అదే విధంగా నక్సల్స్ ప్రాబల్యం కలిగి ఉన్నప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ముఖ్యముగా గంజాయిని నిర్మూలిం చేందుకు ప్రత్యేకంగా దృష్టి సారించి తగు చర్యలు చేపడతామని, తాను అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటా నని, వార్తలు ప్రచురించే ముందు తనను లేదా జిల్లా ఎస్పీలను సంప్రదించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లాలని ఆయన మీడియాను కోరారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం డీఐజీ ని రేంజ్ పరిధిలోని, పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎపి ఈఏపిసెట్ తొలి విడత సీట్ల కేటాయింపు



అమరావతి: ఎపిలో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు గాను అలాట్ మెంట్ ఆర్డర్ విడుదలయ్యింది. తొలి విడత సీట్ల కేటాయింపు ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. ఇటీవల తొలి విడత కౌన్సెలింగ్ నిర్వహించిన అధికారులు బుధవారం మొదటి రౌండ్ సీట్ల కేటాయింపునకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ మేరకు తమ అధికారిక వెబ్ సైట్‌లో అలాట్ మెంట్ ఆర్డర్‌ను అందుబాటులో ఉంచారు.

(మిగతా 2లో)

## ఏపీలో కొత్తగా ఈ మూడు చోట్లా విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తున్నాం



ఏపీలో మూడు కొత్త విమానాశ్రయాలు వస్తున్నా యని బీజేపీ రాష్ట్ర చీఫ్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వెల్లడించారు. దగదర్తి (నెల్లూరు జిల్లా), కుప్పం (చిత్తూరు జిల్లా), మూలపేట (శ్రీకాకుళం జిల్లా)లో నూతన విమానాశ్రయాలు ఏర్పాటవు తాయని చెప్పారు. కేంద్రంలోనూ ఎన్డీయే, రాష్ట్రంలోనూ ఎన్డీయే కూటమి అధికారంలో ఉండడం వల్ల ఇది సాధ్యమవుతోందని అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో ఏపీలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అయ్యాయని పురందేశ్వరి పేర్కొన్నారు. అభివృద్ధి ద్వారా అనుసంధానత పెరగడమే కాదు, ఆర్థిక పురోగతి కూడా సాధ్యమవుతుందని వివరించారు.

## ఈడీ కేసులో ఎక్కడ బయటకు వస్తానో అనే... సీబీఐ అరెస్ట్ చేసింది: కోర్టులో కేజ్రీవాల్



ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయడానికి సీబీఐ వద్ద కారణాలు లేవని... కానీ ఈడీ కేసులో ఎక్కడ బయటకు వస్తారో అనే ఆలోచనతో అరెస్ట్ చేసినట్లుగా తెలుస్తోందని ఢిల్లీ హైకోర్టులో కేజ్రీవాల్ వాదనలు వినిపించారు. తన అరెస్ట్‌ను సవాల్ చేస్తూ అరవింద్ కేజ్రీవాల్ వేసిన పిటిషన్‌పై కోర్టులో ఈరోజు వాదనలు జరిగాయి. కేజ్రీవాల్ తరఫున అభిషేక్ మనుసింఘ్వీ వాదనలు వినిపించారు. వాదనల సందర్భంగా దర్యాప్తు సంస్థపై కేజ్రీవాల్ న్యాయవాది కీలకమైన ఆరోపణలు చేశారు.

ఎట్టి పరిస్థితుల్లో కేజ్రీవాల్‌ను జైల్లోనే ఉంచాలనే ఉద్దేశంతో సీబీఐ ఆయనను అరెస్ట్ చేసిందన్నారు. మద్యం పాలసీకి సంబంధించి ఈడీ కేసులో మూడుసార్లు కోర్టు కేజ్రీవాల్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. ఒకసారి సుప్రీంకోర్టులో మధ్యంతర బెయిల్ లభించిందన్నారు. ట్రయల్ కోర్టు సాధారణ బెయిల్ ఇచ్చిందని, కానీ దానిపై స్టే విధించేలా చేశారని వాదనల సందర్భంగా పేర్కొన్నారు.

ఆ తర్వాత సుప్రీంకోర్టులోను బెయిల్ లభించిందని, అయినా సీబీఐ కేసులో ఇంకా జైల్లోనే ఉన్నారని పేర్కొన్నారు. 2022 ఆగస్ట్‌లోనే మద్యం విధానంపై ఆరోపణలు వచ్చినప్పటికీ కేజ్రీవాల్‌ను విచారించడానికి... అరెస్ట్ చేయడానికి సీబీఐకి ఇప్పుడే ఆలోచన వచ్చిందన్నారు. దీనిని బట్టి ఈ కేసులో ఆయనను అదుపులోకి తీసుకోవాలని లేదా విచారించాలనే ఆలోచనకు సీబీఐ వద్ద కారణాలు లేవన్నారు. ఈడీ కేసు నుంచి కేజ్రీవాల్ ఎక్కడ బయట పడతారో అనే ఆలోచనతో ముందు జాగ్రత్తగా ఇలా ఇన్సూరెన్స్ అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. జైల్లో కేజ్రీవాల్ ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తోందని అభిషేక్ అన్నారు.

మిహిర నక్షత్రేష్టి (1997-2024)



మాస్టర్ ఎమ్.ఆర్.ఎల్.



మేడమ్ వనజ

మిహిర 27 వార్షికోత్సవం

జూలై 19 2024
సా॥6.00 గం॥లకు

ఆహ్వానం

విశాఖ లైబ్రరీ
బివికె కాలేజి ఎదురుగా
విశాఖపట్నం.

జగద్గురువు దివ్య ఆశీస్సులతో, పరమగురువుల ప్రణాళికలతో, వ్యవస్థాపకుల అడుగు జాడలలో, మిహిర తన ప్రయాణమున 27 వర్షములు ముగించుకొని, 28వ సంవత్సరము లోనికి ప్రవేశించుచున్నది. ఏ విధముగా సూర్యుడు తన తారకవ్యూహమున, సంచరించి ఆ కాంతులను భూమిపై ప్రసరించునో, అదే సూర్యునివెలుగులో చంద్రుడు 27 నక్షత్రముల వెలుగులతో జీవసృష్టి చేయునో, మన మిహిరుడు కూడా 27 సం॥లు గురువులయొక్క బాటలో, సప్తకిరణ వ్యూహమున, తన వ్యవస్థలను, కార్యక్రములను, సేవలను, తరగతులను, పత్రికలను, శీర్షికలను మరియు గ్రంథములను అందిస్తూ, 27 విధములైన సోపానములలో నక్షత్రపదమున ప్రయాణిస్తూ 27 సం॥లుగా, నిర్విరామముగా అంతరిక్ష వ్యూహములను, ఆధ్యాత్మికప్రణాళికలను, శాస్త్రజ్ఞానమును, వైద్యవిజ్ఞానమును, చారిత్రాత్మక రహస్యములను ప్రపంచ విషయములను భవిష్యోత్తర మార్గదర్శకత్వమును అందించుచున్నారు.

ఈ శుభతరుణములో మిహిర 27వ వార్షికోత్సవమును తన విజయయాత్రను ఈ ప్రయాణమును నడిపిస్తూ, పాల్గొని సహకరిస్తున్న, భాగస్తులైన వారందరికి కృతజ్ఞతలు తెలియజేయుచున్నది. ఇందులో ఎందరో కృషిదాగియున్నది. మిహిర సంపాదక వర్గము, కార్యవర్గము, కుటుంబసభ్యులు, ప్రభుత్వ ప్రకటన కర్తలు, సహాయకులు, సభ్యులకు ప్రత్యేక అభివందనములు అర్పించుచున్నది. ఈ ప్రయాణమును సాధ్యముచేసిన పాఠకులకు, మరియు మీ అందరి అభిమానము, ప్రోత్సాహము, ఆదరణవల్లే సాధ్యపడినది. ప్రస్తుత ఆధునిక యుగములో రెండు విధములుగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రీతిలో మిహిర సేవలను అందిస్తున్నది. ఇటు మాతృభాష, అటు అంతర్జాతీయ భాషలలో పత్రికలను అందించుచున్నది.

ఈ శుభ సమయమున మిహిర వార్షికోత్సవమును జరిపి మీ అందిరి ఆశీస్సులను ఆకాంక్షిస్తూ మీరు, మీ కుటుంబసభ్యులు పాల్గొని ఈ అక్షరయజ్ఞమును ముందుకు నడిపించుటకు ఆహ్వానిస్తూ.....

ఇట్లు
మాస్టర్ ఎమ్.ఆర్.ఎల్. రావు గారి అక్షరాల పుత్రిక, అక్షర పుత్రిక

Edited, Printed and Published by : MRL Rao, for Mihira Publications, VSP-16

## (మొదటి పేజీ తరువాయిలు)

### మీ పని పూర్తయిన వెంటనే సిస్టమ్స్ లాగౌట్ చేస్తారా..?

ఆదేశాలు ఇచ్చారు.

'చాయ్ పే చర్చ'లో మోదీ, గేట్స్ డిజిటల్ టెక్నాలజీ గురించి చర్చించుకున్న సంగతి తెలిసిందే. ఈసందర్భంగా మోదీ మాట్లాడుతూ.."సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి నేను ఇష్టపడతా. కొత్త విషయాలను తెలుసుకోవడానికి చాలా ఉత్సుకతతో ఉంటా. మా అధ్యక్షతన జరిగిన జీ20 సదస్సులో ఏఐ టెక్నాలజీని వినియోగించుకున్నాం. ఏఐ శక్తిమంతమైనదే. కానీ.. దాన్ని మ్యాజిక్ టూల్‌గా ఉపయోగిస్తే అది తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది. సరైన శిక్షణ లేకుండా దీన్ని ఉపయోగిస్తే దుర్వినియోగమయ్యే ప్రమాదం ఉంది. తప్పుడు వ్యక్తుల చేతుల్లో పడితే వక్రమార్గంలో పయనిస్తుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో డీప్‌ఫేక్‌ను ఎవరైనా వినియోగించొచ్చు. డీప్‌ఫేక్‌తో నా గొంతును కూడా అనుకరించారు" అని వెల్లడించిన సంగతి తెలిసిందే.

### రైలు పరుగు.. సామాన్యుడి వైపా?

అందుబాటులోకి వచ్చాయి. రాబోయే మూడేళ్లలో సుమారు 400 వందేభారత్ రైళ్లు తీసుకొస్తామని 2022 బడ్జెట్‌లోనే కేంద్రం ప్రకటించింది. కానీ, 51 రైళ్లు మాత్రమే ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి. ఆ లెక్కన భారీగా వందే భారత్‌తో పాటు, వందే భారత్ స్లీపర్ రైళ్లు అందుబాటులోకి రావాల్సిఉంది. వాస్తవానికి గంటకు 160 కి.మీ. వేగంతో దూసుకెళ్లే సామర్థ్యం కలిగిన ఈ రైళ్లు గరిష్ఠ వేగాన్ని అందుకోవడానికి ఇంకా చాలా సమయం పట్టే అవకాశం ఉంది. 2020-21లో ఈ రైళ్ల సగటు వేగం గంటకు 84 కిలోమీటర్లుగా ఉండగా.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 76 కిలోమీటర్లకు తగ్గడం గమనార్హం. వీటి వేగం పెంచాలంటే అందుకు అనుగుణంగా ట్రాకులు సిద్ధం చేయడం ఇప్పుడు ప్రభుత్వం ముందున్న సవాల్. వీటితో పాటు అహ్మదాబాద్ - ముంబయి మధ్య బుల్లెట్ రైలు ప్రాజెక్టును గడువులోగా పూర్తి చేస్తే.. కొత్త ప్రాజెక్టులు చేపట్టడానికి వీలవుతుంది.

**బడ్జెట్ అంచనాలు ఇవీ..**

ఓవైపు ఆధునిక సదుపాయాలు కోరుకునే మధ్యతరగతి కలలను సాకారం చేస్తూ.. మరోవైపు భద్రతకు, సామాన్యుడికి రైలు ప్రయాణాన్ని చేరువ చేయడం ఇప్పుడు ప్రభుత్వం ముందున్న సవాల్. 2022-23లో రైల్వేకు రూ.1.40 లక్షల కోట్లు కేటాయించగా.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ పద్దు కింద రూ.2.42 లక్షల కోట్లు కేటాయించారు. మొన్నటి తాత్కాలిక బడ్జెట్‌లో 2.55 లక్షలు కోట్లు కేటాయింపులు జరిపారు. ఈసారి బడ్జెట్‌లో సామర్థ్యం పెంపు, భద్రతకు పెద్దపీట వేయొచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. మరి జులై 23న ఆర్థిక మంత్రిగా నిర్మలమ్మ దేనికి జై కొడతారో వేచి చూడాలి!

### ఎపి ఈఏపిసెట్ తొలి విడత సీట్ల కేటాయింపు

విద్యార్థులు తమకు ఏ కాలేజీలో సీటు వచ్చిందో తెలుసుకోవడానికి ఎపి ఈఏపిసెట్ హాల్‌టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయాల్సి ఉంటుంది. షెడ్యూల్ ప్రకారం ఆయా కాలేజీల్లో సీట్లు పొందిన అభ్యర్థులు 17-22 లోపు చేరాల్సి ఉంటుంది. జులై 19 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. అలాట్‌మెంట్ ఆర్డర్ కోసం లింక్ పై క్లిక్ చేయగలరు.. https://eapcet-sche.aptonline.in/EAPCET/eapAllotment

## హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి లక్ష ఆర్థిక సాయం అందజేసిన 1990 పోలీస్ బ్యాచ్




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** 1990 పోలీస్ బ్యాచ్ కి చెందిన. హెడ్ కానిస్టేబుల్ దివంగత నక్క అప్పారావు కుటుంబ సభ్యులకు పోలీస్ శక్తి వెల్ఫేర్ అసోసియేషన్ 1990 బ్యాచ్ లక్ష రూపాయలు చెక్కును ఆర్థిక సాయం అందించారు. అనంతగిరి పోలీస్ స్టేషన్లో ఉద్యోగం చేస్తూఅనారోగ్యంతో జూలై 7న మృతి చెందారు.

వారి స్వస్థలమైన సాయి నగర్ కాలనీ, ఏయం ఎయల్ కాలేజ్ జంక్షన్, అనకాపల్లి యందు కార్యము జరుగుతుంది అని బ్యాచ్ సభ్యులు తెలిపారు.1990 పోలీస్ ట్రైనింగ్ బ్యాచ్ వారి శక్తి పోలీస్ వెల్ఫేర్ 1990 బ్యాచ్ కు చెందిన సహ ఉద్యోగి ఏ రకమైన కష్టాల్లో ఉన్న ఆదుకుంటుందన్నారు.శక్తి పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ 1990 ప్రెసిడెంట్ టి. అనిల్, సుబ్బరాజు, వెంకటేశ్వర్లు, సాయి, నాయుడు , ముబారక్, బోని శ్రీనివాసరావు, ఆనంద్, రామారావు, నరసింగరావు, అప్పలనాయుడు, కోటేశ్వరరావు, గంగాధర్, వెంకట్రావు, కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ కుటుంబానికి పోలీస్ శక్తి వెల్ఫేర్ అసోసియేషన్ 1990 బ్యాచ్ ఎప్పుడూ అండగా ఉంటుందని మాట ఇచ్చి ధైర్యాన్ని ఇచ్చారు.

## జిల్లా కలెక్టర్ అంబేద్కర్‌ను కలిసిన ఎస్పీ వకుల్ జిందాల్



**విజయనగరం:** జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కలిశారు. జిల్లా ఎస్పీగా బుధవారం బాధ్యతలు స్వీకరించిన వకుల్ జిందాల్, కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం జిల్లాలోని పరిస్థితులపై ఇరువురు చర్చించారు.

# అనకాపల్లి జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎం.దీపిక

### చట్టాలను గౌరవిస్తూ చట్ట ప్రకారం పనిచేస్తాము: జిల్లా ఎస్పీ





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీల్లో భాగంగా విజయనగరం జిల్లా నుండి అనకాపల్లి జిల్లా ఎస్పీగా బదిలీ పై వచ్చి బుధవారం అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ ఎం దీపిక బాధ్యతలు స్వీకరించారు.

అనకాపల్లి జిల్లా ఎస్పీ ఎం.దీపిక, 2014 బ్యాచ్ కి చెందిన ఐపీఎస్ అధికారిణి. ఈ సందర్భంగా మీడియా తో జిల్లా ఎస్పీ ఎం.దీపిక, మాట్లాడుతూ నాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి జిల్లా ప్రజలకు, పోలీసు శాఖకు మంచి పేరు తెచ్చేలా పనిచేస్తానని, గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్ఠ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మహిళలపై జరిగే నేరాల నిర్మూలన, మహిళా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ, శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ తదితర సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటానని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల సహకారంతో వారి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని ఇందుకు పోలీస్ అధికారులు, మీడియా సహకారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ, ఎస్.బి డీఎస్పీ బి. అప్పారావు, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వ రరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ మూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, గణేష్, కుమారస్వామి, మన్మధరావు, సతీష్, నరసింహమూర్తి, సంజీవరావు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం శుభ పరిణామం

### మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగన్ ప్రభుత్వం జారీ చేసిన వివాదస్పద ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చంద్రబాబునాయుడు అధ్యక్షతన క్యాబినెట్ మంత్రుల మీటింగ్ లో రద్దు చేయడం రాష్ట్రానికి శుభ సూచకమని, రైతులు, భూమి ఉన్న ప్రతి వ్యక్తి కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని మాజీ శాసన మండలి సభ్యులు నాగ జగదీష్ అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజల్లో అనేక భయాందోళన నెలకొన్న సంగతి విధితమేనని అధికారంలోకి వస్తే ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ రద్దు చేస్తామని నాడు కూటమి తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలు ప్రకటించిన ప్రకారం నేడు సముచితమైన నిర్ణయం తీసుకొని ప్రజల్లో ఉన్న భయాందోళనను పారదోలిన మహనీయుడు చంద్రబాబు నాయుడు అని నాగ జగదీష్ అన్నారు. అదేవిధంగా ఉచిత ఇసుక విధానానికి మార్గదర్శకాలు రూపొందించేంతవరకు గతంలో ఉన్న విధానం రద్దుచేసి మధ్యంతర వ్యవస్థను ఏర్పాటు చేస్తూ జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 43 కు క్యాబినెట్ ఆమోదముద్ర వెయ్యడం వాళ్ల 40 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కలగడం శుభపరిణామం అని నాగ జగదీష్ అన్నారు. జగన్ రెడ్డి,అధికారులు తీసుకొచ్చిన చీకటి జీవోను జిపిఎస్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నిలుపుదల చేయడం హర్షనీయమని ఇది ఉద్యోగుల్లో ప్రభుత్వంపై నమ్మకం కలిగిందని నాగ జగదీష్ అన్నారు. చంద్రబాబు నాయుడు ఒక నెల పాలనంతా కూడా ప్రజా ఆమోదంగా ఉందని ప్రజలు మెచ్చుకుంటున్నారని నాగ జగదీష్ అన్నారు. ఒక సంవత్సరం ఒక సంవత్సరం కాలంలో రాష్ట్రంలో అనేక మార్పులు, అభివృద్ధి, సాగునీరు, త్రాగునీరు వంటి వాటికి చర్యలు తీసుకుంటున్నారని, అదే సమయంలో పార్టీ కార్యక్రమాలు, నమ్ముకున్న పార్టీ క్యాడర్ కు న్యాయం చేయడానికి నామినేటెడ్ పోస్టులు భర్తీ గతంలా కాకుండా వచ్చి నెలలో భర్తీ చేయడానికి ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నందుకు నాగ జగదీష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉత్తరాంధ్రలో వలస నేతలకు బుద్ధి చెబుతాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గత సార్వత్రిక ఎన్నికలు సమయంలో బీఎస్‌పికి ప్రజలు మంచి సేవలు అందించారు అని బీఎస్పీ రాష్ట్ర సమన్వయ కర్త జే. పూర్ణ చంద్ర రావు తెలిపారు. ద్వారకా నగర్ పౌర గ్రంథాలయంలో బుధవారం విశాఖ జోన్ 1 సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ, శ్రీకాకుళం ప్రజలు మంచివ్యక్తులు. ఉత్తరాంధ్ర రాజకీయ నాయకులు వలస పక్షులు. అనకాపల్లి ఎం పీ గా సీఎం రమేష్ గెలిచారు. ఉత్తరాంధ్ర వెలమ వంటి నేతలు కడప లో పోటీ చేయగలరా అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రలో వలస రాజ్యం అమలు అవుతుంది. వలస రాజకీయ నాయకులు లేకుండా చేస్తాం అని స్పష్టం చేశారు. గతంలో విశాఖ ఎం పి లుగా గెలిచిన పురంధేశ్వరి, నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, సుబ్బ రామి రెడ్డి వంటి నేతలు స్థానికులు కాదు. టీడీపీ, వైసిపి పార్టీలు వలస నేతలకే టిక్కెట్లు ఇచ్చాయి. వైసిపి లో విజయ సాయి రెడ్డి, సుబ్బారెడ్డి ప్రాబల్యం పెరిగింది. డబ్బులు కూడా వలస నేతలే పంచాలి. బొత్స, ధర్మాన వంటి నేతలు కుటుంబ ప్రయోజనాలు కోసమే పని చేసారు. బడుగు బలహీనర్గాలు అసెంబ్లీ లో అడుగు పెట్ట లేదు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో మాయావతి నాలుగు సార్లు సీఎం గా సుపరిపాలన అందించారు. బడుగు లకు రాజ్యాధికారం బీఎస్పీ పుణ్యమే. కాన్సిరాం సిద్ధాంతాలు అనుసరణీయం. టీడీపీ మేని ఫెస్టోలో బీసీలకు రాజకీయ ప్రాధాన్యత ఇస్తాం అన్నారు. చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం కేంద్రానికి ప్రతిపాదన అన్నారు. రాష్ట్రంలో కుల గణన బదులు నైపుణ్య సర్వే చేస్తాం అన్నారు. దేశంలో 1951 లో బీసీలకు రిజర్వేషన్లు అమలు లోకి వచ్చాయి అన్నారు. సిఎం నీలం సంజీవ రెడ్డి హయాంలో బీసీ లకు రిజర్వేషన్లు ఇవ్వలేదు. 1970 దశకంలో బీసీలకు రిజర్వేషన్లు వచ్చాయి. విద్య, ఉద్యోగాలు కోసమే రిజర్వేషన్లు ఉపయోగ పడుతుంది. బీసీ ప్రజలు బీఎస్పీ తో కలిసి రావాలి అని పిలుపు ఇచ్చారు. ఉత్తరాంధ్ర తో మార్పునకు శ్రీకారం చుట్టాలి అని కోరారు. ఎర్ర మట్టి దిబ్బలు వద్ద దోపిడీకి సన్నాహాలు అని వార్తలు వస్తున్నాయి. వైసిపి ప్రభుత్వం ప్రజల స్వేచ్ఛ హరించి అధికారం కోల్పోయింది. ఇది ప్రజల పోరాటం. కులాల మధ్య పోరాటం కాదు అన్నారు.

రాష్ట్ర అధ్యక్షుడు బీ. పరం జ్యోతి మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీ గణన చేయాలి అని డిమాండ్ చేశారు. ఇప్పటికే విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.

మీడియా సమావేశంలో బీఎస్పీ నాయకులు లకే రాజా రావు, ప్రకాశ రావు, సత్యం, తిరుపతి రావు, బాపయ్య, శివ ప్రసాద్, బోని కృష్ణ, చిన్నా రావు, ఎం.సుబ్రహ్మణ్యం, వేంకటేశ్వర రావు, అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# వసంత కెమికల్ కంపెనీలో అగ్నిప్రమాదం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అచ్యుతాపురం సెజ్ లో బుధవారం ఉదయం వసంత కెమికల్ కంపెనీలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కంపెనీలో రియాక్టర్ పేలుపోవడంతో భారీ మంటలు చెలరేగాయి. ఒకరి మృతి చెందినట్లు తెలుస్తోంది. ఒకరికి గాయాలు కారణంగా అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. కంపెనీలో పనిచేసిన ఉద్యోగులు సురక్షితంగా ఉన్నారో లేదో మరి ఇంకెవరికైనా ప్రమాదం జరిగిందా అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాంబిల్లి సీఐ నర్సింగరావు, తహసిల్దార్ జరిగిన సంఘటనపై యాజమాన్యంతో పేలుడుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు.

| | |
|---|---|
| **పంచాంగం** | గురువారం 18-07-2024<br>క్రోధి నామ సంవత్సరము<br>దక్షిణాయణం, గ్రీష్మరుతువు<br>ఆషాఢ మాసం |
| తిథి | : శు. ద్వాదశి సా. 06.03 |
| నక్షత్రం | : జ్యేష్ఠ రా. 01.43 |
| వర్జ్యం | : ఉ. 07.04 ల 08.40 |

## అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాలలో సోలార్ ప్లాంట్ ప్రారంభం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి ఏ ఎం ఏ ఎల్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నాలుగు కిలోవాట్ల సామర్థ్యం తో 3.5 లక్షల రూపా యల తో ఏర్పాటుచేసిన సోలార్ ప్లాంట్ ను బుధవారం ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్యశాఖ రాష్ట్ర సంయుక్త సంచాలకులు, కళాశాల పూర్వ విద్యార్థి కర్రి అప్పారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో పేద, మధ్యతరగతి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన ఘనత అనకాపల్లి కళాశాలకే చెందుతుందన్నారు. ఈ కళాశాలలో చదువుకున్న వేలాదిమంది విద్యార్థులు నేడు దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉండడం కళాశాలకు గర్వకారణం అన్నారు. వ్యాపారవేత్త పెంటకోట సూరిబాబు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో కళాశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కరస్పాండెంట్ దాడి శ్రీనివాసరావు, సభ్యులు వాసిరెడ్డి బాలకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ గెల్లా జయబాబు, పర్యవేక్షకులు పీ అనురాధ, పూర్ విద్యార్థుల సంఘ ప్రతినిధులు బొడ్డేడ అప్పారావు, పెనుమత్స కృష్ణంరాజు, కేఎస్వీ సత్యనారాయణ, కొణతాల రాజేంద్రప్రసాద్, ఎస్వీ నరసింహం, ఎస్.జగ్గారావు, బాబూజీ, ఏపీఎస్ ప్రసాద్, మళ్ళ కోటేశ్వరరావు, ఎన్ కృష్ణబాబు, సిహెచ్ ధనంజయ, ఫిజిక్స్ హెడ్ నిరంజన్ కుమార్, కే ఏ ఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రాల్లో ప్రత్యేక కౌంటర్లు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిత్యావసర సరుకులు అయిన బియ్యం, కంది పప్పు ధరలు నియంత్రణకు జిల్లాలో ప్రత్యేక కౌంటర్లను పది రోజుల కిందట పార్వతీపురం, సాలూరు, పాలకొండలలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెల 17వ తేదీ నుండి ఇతర మండల కేంద్రాల్లో ఏర్పాటు చేశామని చెప్పారు. వినియోగదారులకు స్థిరమైన ధరలకు నిత్యావసర వస్తువులను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాట్లు చేశామన్నారు. రెడ్‌గ్రామ్ పప్పు (దేశవాళీ రకం), బి పి టి / సోనామసూరి ఫైన్ రైస్ (స్టీమ్డ్) మరియు బి పి టి / సోనా మసూరి ఫైన్ రైస్ (ముడి) బహిరంగ మార్కెట్లో రూ.181/-, 55.85/-, 52.40/- ధరలు ఉంటే ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక కౌంటర్లులో రూ.160/-, రూ.49/-, రూ. 48/- లకే విక్రయించడం జరుగుతుందన్నారు.ప్రత్యేక కౌంటర్లలో దేశవాళీ రకం రెడ్‌గ్రామ్ పప్పు కిలోకు రూ.160/- , బి పి టి లేదా సోనామసూరి స్టీమ్డ్ రైస్ రూ.49/- , ముడి బియ్యం రూ.48/- అని స్పష్టంగా చూపే బ్యానర్‌లను ప్రదర్శించాలని ఆమె పేర్కొన్నారు. కౌంటర్ల ద్వారా నాణ్యమైన సన్న బియ్యం, ఆర్జీ పప్పు విక్రయించడం జరుగుతుందని అన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ప్రత్యేక కౌంటర్లను సందర్శించి, విక్రయాలను పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## ఐశ్వర్య వెంకటేశ్వర ఆలయంలో తొలి ఏకాదశి వేడుకలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక కీటిన్ పేట వద్ద గల ఐశ్వర్య వేంకటేశ్వర ఆలయం లో తొలి ఏకాదశి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఆషాడ శుద్ధ ఏకాదశి ( తొలి ఏకాదశి) సందర్భంగా ఆలయంలో ముందుగా శ్రీవారికి అర్చనలు, అభిషేఖాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధానార్చకులు పురాణం శేషాచార్యులు, అర్చకులు విష్ణు స్వామి వారికి లక్ష తులసి పూజ కార్యక్రమం జరిగింది. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమం లో ఆలయ ట్రస్టీలు కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి, కె సూర్యనారాయణ మూర్తి, కె భానోజీ రావు,కె శ్రీనివాసరావు, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

గురువారం 18-07-2024

# నాన్న జీవనదాత

'దేహం తండ్రి ప్రసాదం' అని వేదం స్పష్టంగా చెప్పింది.

'పురుషే హవా అయిమదితో గర్భో' అని మొదలయ్యే ఐతరేయ మంత్రం- శుక్రం రూపంలో, అంటే వీర్యంగా పురుషుడు స్త్రీ యందు ప్రవేశించడం వల్ల దేహధారణ జరుగుతుందని వివరించింది.

తండ్రి బింబం అయితే, తనయుడు ప్రతిబింబమని దీని అర్థం.

తండ్రి మాటను నిలబెట్టడం కోసం రాముడు చేసిన అపూర్వ త్యాగాన్ని రామాయణం విస్తారంగా చర్చించింది.

తండ్రి యయాతికి తన యౌవనాన్నే ధారపోసిన పూరుడి కథను భాగవతం వర్ణించి చెప్పింది.

తండ్రి కోసం భీషణ ప్రతిజ్ఞ చేసి చివరికంటా బ్రహ్మచర్యం పాటించిన భీష్మ పితామహుడి గాథను భారతం వివరించింది.

'పుత్ర శబ్దానికి తన మంచి పనులతో ప్రీతి కలిగించేవాడు, పితృభక్తి గలవాడు మాత్రమే అర్హుడు' అని మన పెద్దలు నిర్వచించారు.

'భార్య, భర్త అనే రెండు తాళ్లు ముడివేస్తే, ఆ ముడి- సంతానం' అంటాడు భర్తృహరి.

దాన్నే 'సుతాకారపు ముడి' అని చెబుతారు.

అది పేగు బంధం. ఆ బంధం శిథిలమైతే బతుక్కి అర్థం ఉండదు.

వృద్ధులైన తల్లిదండ్రులను కావడిలో స్వయంగా మోస్తూ తీర్థయాత్రలకు తిప్పిన 'శ్రవణ కుమారుడు'

అనుక్షణం తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాచుకున్న 'ప్రవరాఖ్యుడు'

అమ్మ ఆర్యమాంబకు ఇచ్చిన మాట కోసం సన్యాస దీక్ష నుంచి దిగివచ్చి అమ్మకు అంత్యక్రియలు నిర్వహించిన శంకరులు.

ఇలాంటివారే పుత్ర శబ్దానికి అర్హులు.

అంతేకాని- వృద్ధులైన అమ్మానాన్నలను సేవించడం కంటే, వృద్ధాశ్రమాల్లో పెట్టి పోషించడం సౌకర్యంగా ఉంటుందనుకునేవాళ్లు, పుత్రులు అనిపించుకోరు.

అమ్మను ఇంట్లో ఉంచుకుందాం దేనికైనా 'పని' కొస్తుందని, అమ్మానాన్నలను విడదీసేవారికి 'తల్లిదండ్రులు' అనే పదం గురించి బొత్తిగా తెలియదని అర్థం.

ఆ పదం సమాసరీత్యా ద్వంద్వమే కానీ, స్వభావరీత్యా ఏకవచనమే!

కాబట్టే విగ్రహవాక్యం 'తల్లియును తండ్రియును' అంటూ ఏకవచనంలో చెప్పాలంది వ్యాకరణ శాస్త్రం.

'వారు ఇద్దరు కారు, ఒక్కరే' అనే భావనను మనలో పెంపొందించడానికే భారతీయ తత్వ చింతన అర్ధనారీశ్వర తత్వాన్ని ప్రతిపాదించింది.

కుటుంబ వ్యవస్థకు, గృహస్థధర్మ నిర్వహణకు ఆధారపీఠాలుగా నిలిచిన నాలుగు మూల స్తంభాల్లో 'మాతృదేవోభవ' 'పితృదేవోభవ' లను మొదటి రెండుగా చెబుతారు.

వీటిలో అమ్మకు- పెరట్లో తులసి మొక్క గూట్లో కాంతులీనే ప్రమిద దీపం ప్రతీక!

ఇంటి వాకిటా వికాసాన్ని వెదజల్లే వీధిగడప దీపం నాన్నకు ప్రతీక!

లోకంలో అమ్మలపై వచ్చినంత కవిత్వం నాన్నల గురించి రాకపోవడంలో విచిత్రం ఏమీ లేదు.

అమ్మ ప్రేమ పారదర్శకం, నాన్న ప్రేమ గుంభనం కావడమే దానికి కారణం. అమ్మది ఆప్తవాక్యం, నాన్నది గుప్తధనం!

అమ్మ ప్రేమలో వై శాల్యం ఎక్కువ. నాన్న ప్రేమకు లోతెక్కువ.

ఆత్మీయత, వాత్సల్యం వంటి విషయాల్లో ఇద్దరి స్వభావాలూ ఒక్కటే అయినా- నాన్న అంత తొందరగా బయటపడడు కాబట్టి, అమ్మతో ఉన్నంత చనువు నాన్నతో లేకపోవడం లోక సహజం!

అమ్మ జన్మదాత, నాన్న జీవనదాత. పిల్లలకు రక్షణ, పోషణ విషయంలో నాన్నే ఆలంబన.

శ్రమ విషయంలో కొడుకు తనకన్నా తక్కువ కష్టాలతో గట్టెక్కాలని, స్థాయి విషయంలో తనకన్నా చాలా ఎత్తుగా ఉండాలని తపన పడని తండ్రి ఉండడు. దానికోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధపడటం నాన్న లక్షణం !

# వినియోగంలోకి సంత మార్కెట్ షెడ్లు

## ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు తప్పవు - చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** చింతపల్లి మేజర్ పంచాయతీలో నాబార్డ్ వారి సహకారంతో నిర్మించిన మార్కెట్ షెడ్లను బుధవారం నాడు స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, పంచాయతీ సెక్రెటరీ కే శ్రీనివాస్ లు వినియోగంలోకి తీసుకొస్తూ వ్యాపారస్తులకు షెడ్లలో స్థలాలు కేటాయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుష్పలత మాట్లాడుతూ ప్రతి బుధవారం మార్కెట్ షెడ్లలోనే సంత జరపాలని, మరల రహదారికి ఇరువైపులా దుకాణాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ కి అంతరాయం కలిగించరాదని, మార్కెట్ షెడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి దుకాణదారు చెత్తబుట్టను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పంచాయతీలో ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టాలని, ప్లాస్టిక్ కారకాలైన వాటర్ ప్యాకెట్లు, హేండ్ కవర్లు వంటి హాని కలిగించేవి వాడరాదని, ఆగస్టు ఒకటి నుంచి దుకాణాలలోనే గాక ఇతర ప్రదేశాలలో ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే దుకాణ దారులకు జరిమాన విధించబడు తుందని అన్నారు. అదేవిధంగా ప్రతి దుకాణం ఎదుట డస్ట్ బిన్స్ కచ్చితంగా పెట్టాలని ఆదేశించారు. వ్యర్థాలను మురుగు కాలువలోకి పడేయడం వల్ల ఎక్కడ నీరు అక్కడే స్తంభించి పోతుం దని, దీనివల్ల దోమలు, ఇతర కీటకాలు వృద్ధిచెంది ప్రజలకు మలే రియా, డెంగ్యూ ప్రాణాంతక వ్యాధులు సోకే అవకాశం ఉందని, కాబట్టి కచ్చితంగా దుకాణాల ఎదుట డస్ట్ బిన్ వాడాలని సూచించారు. పంచాయతీ పరిధిలో పందుల పెంప కం దారులు వాటిని పట్టి ఇతర ప్రదేశాలకు తరలించాలని, పంచా యతీ లో ఎక్కడ కనబడినా పెంపకం దారులపై కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చ రించారు. ప్రస్తుతం అపెడమిక్ సీజన్ కావడం వల్ల ప్రజలు మురిగిన మామిడి పళ్ళు, పనస పళ్ళు, నిలువవుంచిన మాంసాహారం తినరాదని, వాటి వలన ప్రాణాంతక వ్యాధులు వస్తాయని, ప్రజలు వాటికి దూరంగా ఉండాలని కోరారు. అంతేకాకుండా దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఇంటి పరిసరాలలో నీరు నిలవ లేకుండా చూసుకోవాలని, నిద్రించే సమయంలో దోమతెరలు వినియోగించాలని, చిన్నపాటి అనారోగ్యానికి కూడా వైద్యాధికారులను సంప్రదించాలని పంచాయతీ ప్రజలకు సూచించారు.

# నేటి నుంచి కుష్టువ్యాధిపై ఇంటింటి సర్వే

**విజయనగరం:** జిల్లాలో గురువారం నుంచీ కుష్టువ్యాధిని గుర్తించేందుకు సర్వే జరగనుంది. దీనికోసం ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఇంటింటికి వచ్చి వివరాలను సేకరించనున్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా, ఈ నెల 18 న ప్రారంభమయ్యే ఈ సర్వే ఆగష్టు 02 వరకు జరుగుతుంది. ప్రతీ ఇంటికి వెళ్లి, ఎవరికైనా కుష్టువ్యాధి లక్షణాలు ఉంటే నమోదు చేసుకుంటారు. దీని కోసం జిల్లా వ్యాప్తంగా 1790 బృందాలను ఏర్పాటు చేశారు. ఒక్కో బృందంలో ఒక ఆశా వర్కర్ లేదా ఏఎన్ఎం, ఒక వాలంటీర్ ఉంటారు. ఈ వ్యాధిని ముందే గుర్తించడం వల్ల, సకాలంలో ఎండిటి చికిత్స ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేసే వీలుంది. అలాగే వ్యాధి వ్యాప్తిని కూడా అరికట్టవచ్చు. ముఖ్యంగా వ్యాధిగ్రస్తులకు అంగవైకల్యం బారినుంచి కాపాడవచ్చు. మైక్రో బాక్టీరియం లెప్రే అన్న బాక్టీరియా ఈ వ్యాధికి కారణం. తుంపర్లు ద్వారా ఒకరి నుంచి మరొకరికి ఈ బాక్టీరియా వ్యాప్తి చెందుతుంది. వారి వ్యాధి నిరోధకతను బట్టి వ్యాధి లక్షణాలు బయట పడేందుకు 3 నుంచి 8 సంవత్సరాలు పడుతుంది.

**కుష్టువ్యాధి లక్షణాలు ఇవే :**

చర్మంపై స్పర్శ, నొప్పి, దురద లేని మచ్చలు. చర్మంపై ఎర్రని లేదా రాగిరంగు మచ్చలు. చెవులపై, వీపుపై, ఎదపై నొప్పిలేని బుడిపెలు. కనురెప్పలు పూర్తిగా మూయలేకపోవడం కనుబొమలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం. నొప్పిగా ఉన్న నరములు. చేతులు, పాదాలు, నరాల్లో తిమ్మిర్లు. అరిచేతులు, పాదాలు స్పర్శ లేకపోవడం, పొడిబారిపోవడం. చేతులు, పాదాల్లో నొప్పి తెలియని గాయాలు, పుండ్లు. చేతివేళ్లు, కాలివేళ్లు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం. చల్లని, వేడి వస్తువులను గుర్తించలేకపోవడం. చేతులనుంచి వస్తువులు జారిపోవడం. మణికట్టు లేదా మడమను పైకి లేపలేకపోవడం. కాళ్లనుండి చెప్పులు జారిపోవడం.

**కుష్టు రహిత జిల్లాగా మారుద్దాం : కలెక్టర్ అంబేద్కర్**

కుష్టువ్యాధి వ్యాధి రహిత జిల్లాగా మారుద్దామని కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. వ్యాధి వ్యాప్తి చెందకుండా జిల్లాలో అన్ని రకాల నిర్మూలనా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా వ్యాధిని చాలావరకు అరికట్టవచ్చునని, వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించవచ్చునని సూచించారు. ఇంటింటికి వెళ్లి వ్యాధి లక్షణాలను గుర్తించడం తో బాటు, ప్రతీ పాఠశాలకు వెళ్లి విద్యార్థులను తనిఖీ చేసి, స్పర్శ లేని మచ్చలు, ఇతర లక్షణాలు ఏమైనా ఉంటే గుర్తించాలన్నారు. మన ప్రాంతంలోనే ఈ వ్యాది ఎక్కువగా ఉండటానికి తగిన శాస్త్రీయ కారణాలను అన్వేషించాలని ఆదేశించారు. సర్వే కోసం ఇంటివద్దకు వచ్చే ఆశావర్కర్లు, వైద్య సిబ్బందికి ప్రజలు పూర్తిగా సహకరించాలని, తమ దేహంపై స్పర్శలేని మచ్చలు, వ్యాధి ఇతర లక్షణాలు ఏమైనా ఉంటే వివరాలను వారికి తెలియజేసి, కుష్టురహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.

# వసంత కెమికల్స్ కంపెనీలో ప్రమాదం జరగడం దురదృష్టకరం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అచ్యుతాపురం ఎస్ ఇ జెడ్ లో వసంత కెమికల్స్ కంపెనీ బ్లాక్ -6 లో ఈరోజు ఉదయం 8-15 గంటలకు జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పేర్కొన్నారు. ఈరోజు ఉదయం వసంత కెమికల్స్ కంపెనీలో హలార్ కోటెడ్ ఆటో క్లేవ్ రియాక్టర్ పేలుడు వల్ల ఈ ప్రమాదం జరిగిందన్నారు. ఈ సంఘటనలో ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడ్డారని వారిని వైద్యం కోసం జిల్లా ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించి , వైద్యం అందిస్తుండగా మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారన్నారు. మృతి చెందిన కార్మికుడు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ప్రదీప్ రౌత్ (44)గా గుర్తించారని తెలిపారు. ఈ ప్రమాదంలో మరణించిన ప్రదీప్ రౌత్ కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కంపెనీ యాజమాన్యం 35 లక్షల రూపాయలను ఎక్స్ గ్రేషియా చెల్లించేందుకు అంగీకరించినట్లుగా కలెక్టర్ తెలిపారు. దీనితో పాటు ఈఎస్ఐ బెనిఫిట్స్ ను కూడా కుటుంబ సభ్యులకు అందించడం జరుగుతుందన్నారు. ప్రమాదంలో మరణించిన వ్యక్తి భార్య , ఇద్దరు పిల్లలు ఒరిస్సా నుంచి అనకాపల్లి బయలుదేరి వస్తున్నారని, తదుపరి చర్యలకై జిల్లా యంత్రాంగం తగుచర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మండల రెవెన్యూ అధికారి, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, కార్మిక, పరిశ్రమల, ఏపీఐఐసీ శాఖల అధికారులు మరియు సిబ్బందితో సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టినట్లుగా కలెక్టర్ తెలిపారు. ఇతర కార్మికులకు ఎవరికి ఎటువంటి గాయాలు కలగలేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇటువంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

రెవిన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన జనరల్ మేనేజర్ ఇండస్ట్రీస్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, అసిస్టెంట్ డెవలప్మెంట్ కమిషనర్ ఫర్ ఏ ఎస్ ఈ జెడ్, డిస్టిక్ ఫైర్ ఆఫీసర్, ఏపిఐఐసీ జోనల్ మేనేజర్, ఏ పి పి సి బి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కమిటీ ప్రమాదానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నివేదికను 7 రోజుల లోపు సమర్పించవలసినదిగా కలెక్టర్ ఆదేశించారు.



# వివాహిత ఆత్మహత్య

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి జోన్ తగరపువలస పరిధి స్థానిక కొండపేట వద్ద నివాసం ఉంటున్న ఓ వివాహిత మంగళవారం రాత్రి ఆత్మహత్య చేసుకొన్న వైనమిది. దీనికి సంబంధించి భీమిలి సి ఐ రమేష్ బుధవారం వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ముర్షిదాబాద్ కు చెందిన టింకు కుమార్ ఘోష్(36) 2019లో పశ్చిమ బెంగాల్ కే చెందిన మధుమిత ఘోష్(21) తో వివాహం అయ్యింది. వారికి 4ఏళ్ల పాప ఉన్నది. వీరు బతుకు తెరువు నిమిత్తం కొన్నాళ్ళ క్రితం తగరపువలస కు వచ్చారు.భర్త తగరపువలస లో ఓ మిఠాయి దుకాణం లో పనిచేస్తున్నాడు. అయితే ఈమధ్య భార్య భర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. ఇది ఇలా ఉంటే మంగళవారం రాత్రి భార్య, కుమార్తె ముందు గదిలో పడుకొంటే భర్త హాల్ లో పడుకొన్నాడు. బుధవారం ఉదయం భార్య ఫోన్ నుండి అలారం మోగడం తో భర్త లేచి భార్య పడుకొన్న గదిలోకి వెళ్లేందుకు తలుపు తెరిచి చూడగా భార్య మధుమిత స్లాబ్ హుక్ కు చీర తో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొంది. వెంటనే భర్త పింకు కుమార్ తాను పని చేసే మిఠాయి దుకాణం మేనేజర్ సురేష్ కు తెలిపి అనంతరం బుధవారం ఉదయం భీమిలి పోలీస్ లకు ఫిర్యాదు చేసారు. వారి ఫిర్యాదు మేరకు ఎస్ఐ జి హరీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వసంత కెమికల్స్ ప్రమాదంపై విచారణ జరిపి కంపెనీ యాజమాన్యాలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని రాంబిల్లి వద్ద గల వసంత కెమికల్స్‌లో రియాక్టర్ పేలిన ప్రమాదంలో ఒడిశాకు చెందిన ప్రదీప్‌రౌత్ (44) అనే కార్మికుడు మరణించారు. మరణించిన కార్మికుడి కుటుంబానికి కోటి రూపాయాలు పరిహారం ఇవ్వాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి కంపెనీ యాజమాన్యాలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది.

ఫార్మాసిటీలో కార్మికుల ప్రాణాలను యాజమాన్యాలు గాలికి వదిలేస్తున్నాయి. భద్రతా ప్రమాణాలు పాటించడంలో ఫార్మా కంపెనీలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. కార్మికులకు పని ప్రదేశాల్లో భద్రత లేకుండా పోతుంది. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే కమిటీల పేరుతో హడావడి చేస్తున్నారు. కంపెనీల్లో ఉన్న లోపాలపై నిరంతరం తనిఖీలు చేయడంలేదు. ఇన్ని ప్రమాదాలు సంభవిస్తున్నా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఫ్యాక్టరీస్ ఆఫ్ ఇన్‌స్పెక్టర్ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

ఇటీవల కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్ పారిశ్రామిక అధిపతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నిర్వహించి నాలుగు రోజులు గడవక ముందే ఈ ప్రమాదం సంభవించింది. జిల్లా అధికార యంత్రాంగం ప్రమాదాలకు కారణమైన కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం వల్లే తరుచూ ఈ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. గతంలో కూడా పరవాడ, అచ్యుతాపురం సెజ్‌ల్లో జరిగిన ప్రమాదాలపై అధికార యంత్రాంగంతో కమిటీలు వేసి విచారణ నిర్వహించారు. ఆ కమిటీలు ఇచ్చిన నివేదికలు బహిర్గతం చేసి కంపెనీ యాజమాన్యాలపై చర్యలు తీసుకొని వుంటే నేడు ఇలాంటి ప్రమాదాలు మరలా సంభవించేవికాదు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం స్పందించి ప్రమాదాలకు కారణమైన కంపెనీపై సమగ్ర విచారణ జరిపి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కే లోకనాథం డిమాండ్ చేశారు.

# డీఐజీ గోపీనాథ్ జెట్టి నీ మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్పీ.దీపిక



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విశాఖ రేంజ్ కార్యా లయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీఐజీ గోపీనాథ్ జట్టినీ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బుధవారం ఎం.దీపిక మర్యాదపూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలియజేశారు.

# శేషశయన అవతారం లో జగన్నాధుడు

## ముగిసిన జగన్నాథుని కల్యాణ రథోత్సవాలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** జగన్నాథస్వామి బుధవారంశేషశయన (వైకుంఠ నారాయణుని) అవతారం లో భక్తులకు దర్శనమిచ్చారు. సుభద్ర జగన్నాథ కల్యాణ రథోత్సవాల్లో భాగం గా స్థానిక ఇంద్రద్యుమ్న మందిరం లో కొలువై ఉన్న సుభద్ర బలభద్ర సహిత జగన్నాధుని దశావతారాలను పురస్కరించికొని ఆలయ ట్రస్టీ, ప్రధానార్చకులు రొంపిచర్ల సింగరాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు రొంపిచర్ల కృష్ణమాచార్యులు స్వామి వారిని వైకుంఠ నారాయుణుడు గా అలంకరించి ప్రత్యేక పూజలు చేసారు.శయన ఏకాదశి (ఆషాడ తొలి ఏకాదశి) సందర్భంగా ఆలయం కు వచ్చిన అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని తరించారు.సాయంత్రం భీమిలి లో వివిధ ప్రాంతాలలో స్వామి వారి మారు రథోత్సవం ఊరేగింపుగా సాగింది.రాత్రి స్వామి వారు వైకుంఠ ప్రవేశం,అనంతరం జగన్నాయక సంవాదం, చివరిగా మంగళ హారతి,భక్తులకు ప్రసాదాల వితరణ తో సుభద్ర జగన్నాధ కల్యాణ రథోత్సవాలు పరి సమాప్తమయ్యాయి.



# పెంచిన పెన్షన్ అందించండి

## ఎమ్మెల్యేకు వికలాంగుడి విజ్ఞప్తి

## స్పందించిన ఎమ్మెల్యే

**చోడవరం, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు పెంచిన పెన్షన్ అందజేయాలని వికలాంగుడైన గుమ్మాల శ్రీనివాసరావు కుమారుడు పెంటయ్య స్థానిక ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. 24 ఏళ్ల యువకుడైన ఇతడు లేవలేని పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నాడు. గత ప్రభుత్వం మంజూరు చేసిన 6000 రూపాయల

పి.హెచ్.సి పెన్షన్ అందుతుందని అయితే మంచం మీద లేవ లేని వాళ్లకు 15 వేల రూపాయలు ఇస్తానని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన. ఆ పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజుని పార్టీ కార్యాలయంలో కలిసి అతని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వికలాంగున్ని పరామర్శించి ఇతడికి పెంచిన పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సిఫారసు చేశారు.

# జుట్టు రాలుతోందా?



జుట్టు రాలడం అనేది ప్రతి ఒక్కరికీ వస్తుంది. అయితే ఇది మామూలుగా మారకముందే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. సాధారణ పరిస్థితుల్లో రోజుకు 50 నుంచి 100 వెంట్రుకలు రాలిపోతాయి. ఉదయం లేదా స్నానం చేసిన తర్వాత మీ దిండుపై కొంత వెంట్రుకలు కనిపించడం సాధారణం. మీరు కోల్పోయే జుట్టు మొత్తం దాని పొడవు మరియు మందంపై ఆధారపడి ఉంటుంది మరియు మీరు పడుకునే దిండు కూడా తరచుగా జుట్టు రాలడానికి దోహదం చేస్తుంది.

అయితే జుట్టు రాలడం సాధారణం కంటే ఎక్కువగా ఉంటే మాత్రం జాగ్రత్త పడాలి. ఇది మిమ్మల్ని ప్రమాదకరమైన పరిస్థితి లో ఉంచుతుంది. కాబట్టి చాలా జాగ్రత్తగా ఉండండి. జుట్టు ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలను కనుగొ నడానికి ఏమి చూడాలో చూద్దాం. అంతేకాదు, మీ జుట్టు రాలడం విపరీతంగా ఉందో లేదో తెలుసు కోవడానికి మనం కొన్ని విషయాలు వెతకవచ్చు.

ఒకసారి చూడు మీరు సాధారణం కంటే ఎక్కువగా రాలిపోతుంటే చెప్పడానికి ఒక మార్గం ఏమిటంటే మీ జుట్టు పట్టుకుని మెల్లగా లాగడం. మీరు సరైన మొత్తంలో జుట్టును కోల్పోతే, 3 కంటే ఎక్కువ వెంట్రుకలు రాలవు. కానీ మీకు అసాధారణంగా జుట్టు రాలిపోతే జుట్టు రాలిపోయే సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది మీకు మరింత ప్రమాదాలను కలిగిస్తుంది. ఈ స్థితిలో, జుట్టును జాగ్రత్తగా చూసుకోవడం ద్వారా మాత్రమే జుట్టు రాలడాన్ని నివారించవచ్చు.

షవర్ తర్వాత జుట్టు మీరు స్నానం చేసిన తర్వాత బాత్రూంలో ఎంత జుట్టు పడి ఉందో మీరు చూడవచ్చు. తలస్నానం చేస్తే కొన్ని వెంట్రుకలు రాలిపోవడం సహజం. కానీ ఆ తర్వాత దువ్వెన మరికొన్ని కోల్పోవచ్చు. కానీ మీరు మీ బాత్రూమ్ ఫ్లోర్‌లో చాలా జుట్టును నిరంతరం గమనిస్తే, అది అధిక జుట్టు రాలడానికి సంకేతం కావచ్చు. ఈ విషయాలను పెద్దగా వట్టించుకోకపోవడం ముఖ్యం. ఎందుకంటే మీలో ఎక్కువ సమస్యలు మరియు ఒత్తిడి ఉన్నాయన్నది నిజం.

మీకు అధిక జుట్టు రాలుతుందో లేదో తెలుసు కోవడానికి మరొక మార్గం ఏమిటంటే, మీ జుట్టును 60 సెకన్ల పాటు బ్రష్ చేయండి మరియు రాలిపోయే వెంట్రుకల సంఖ్యను లెక్కించండి. దాదాపు 10 వెంట్రుకలు రాలడం సాధారణం, మరియు మీకు ఎన్ని వెంట్రుకలు వచ్చినా, మీరు అధిక జుట్టు రాలడం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇది తరచుగా మరిన్ని సవాళ్లను సృష్టిస్తుంది.

పోనీటైల్ మీరు మీ జుట్టును కట్టుకునే విధానం కూడా మీ జుట్టు ఆరోగ్యాన్ని తెలియజేస్తుంది. జుట్టు పల్చబడటం అనేది మీరు డాక్టర్‌ని సంప్రదించవలసిన సంకేతాలలో ఒకటి. గణనీయమైన వ్యత్యాసం ఉన్నంత వరకు మీరు దానిని గమనించనప్పటికీ, ఇది గణనీయమైన జుట్టు రాలడాన్ని సూచిస్తుంది. పోనీటైల్‌ని చూసి జుట్టు మందాన్ని చెప్పవచ్చు.

బట్టతలని గమనించండి బట్టతల అనేది పురుషులలోనే కాదు స్త్రీలలో కూడా వస్తుంది. ముందుగా చేయవలసినది బట్టతల కోసం మీ స్కాల్ప్ చెక్ చేసుకోవడం. మీరు క్రమం తప్పకుండా జుట్టు రాలడాన్ని అనుభవిస్తే, మీరు మీ తలపై బట్టతల కూడా కావచ్చు. మీరు సన్నబడటానికి పాచెస్ గమనించినట్లయితే, ఇది జుట్టు రాలడానికి మొదటి సంకేతాలలో ఒకటి కావచ్చు. కాబట్టి తెలుసుకోవలసిన విషయం ఏమిటంటే దానిని ఎప్పుడూ పెద్దగా పట్టించుకో కూడదు.

దిండుపై శ్రద్ధ వహించండి నిద్రపోతున్నా 5 నుంచి 20 వెంట్రుకలు రాలడం సహజం. ముఖ్యంగా మీరు కాటన్ దిండుపై పడుకుంటే జాగ్రత్తగా ఉండండి. అవి మీ జుట్టు నుండి తేమను గ్రహిస్తాయి. ఇది జుట్టును పొడిగా మరియు పెళుసుగా చేస్తుంది. కానీ మీరు ఉదయాన్నే మీ దిండుపై చాలా వెంట్రుకలను చూడటం ప్రారంభిస్తే, మీరు అధిక జుట్టు రాలడాన్ని ఎదుర్కొంటున్నారనే సంకేతం కావచ్చు. కాబట్టి మీరు పైన పేర్కొన్న ఏవైనా లక్షణాల ద్వారా ప్రభావితమైతే, మీరు దానిని గుర్తించి, నివారణను కనుగొనాలి.

# ఈ ఆహారాలను చాలా మితంగా తీసుకోండి



ఆర్థ్రైటిస్, ఇన్ఫ్లమేటరీ జాయింట్ డిజార్డర్.. కీళ్లు, ఇతర కణజాలాలపై ప్రభావం చూపుతాయి. భరించలేని నొప్పికి కారణం అవుతుంది. ఆర్థ్రైటిస్‌కు చికిత్స లేనప్పటికీ.. ప్రారంభ రోగ నిర్ధారణ లక్షణాల నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడే టిప్స్ చాలానే ఉన్నాయి. ఈ సంవత్సరం ప్రపంచ ఆర్థ్రైటిస్ డే థీమ్ 'ఇది మీ చేతుల్లోనే ఉంది, చర్య తీసుకోండి'. ఈ నినాదంతో ఆర్థ్రైటిస్ సమస్యపై పోరాటం మీ చేతుల్లోనే ఉందని, తక్షణమే ఆర్థ్రైటిస్ సమస్య నుంచి బయటపడేందుకు చర్యలు తీసుకోవాలని నినదించింది డబ్ల్యూహెచ్ఓ. ఆర్థ్రైటిస్‌తో బాధపడుతున్న వ్యక్తులు, వారి సంరక్షకులు, కుటుంబాలు, ఇతరులను వారి జీవనశైలిని మెరుగుపరచడానికి చర్య తీసుకునే విధంగా ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించడమే దీని లక్ష్యం. ఆర్థ్రైటిస్ వ్యాధి నివారణకు మంచి పోషకాహారం తీసుకోవడంతో పాటు, శారీరక శ్రమ కూడా చాలా ముఖ్యం. హానీకరమై ఆహారాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వలన కీళ్ల నొప్పుల సమస్య నుంచి బయటపడొచ్చు.

కొన్ని ఆహారాలు, డ్రింక్స్ ఆర్థ్రైటిస్ సమస్యను, తీవ్రతను తగ్గిస్తుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. జీవన ప్రమాణాన్ని కూడా పెంచుతుందని చెబుతున్నారు. అదే సమయంలో మరికొన్ని ఆహారాలు ఆర్థ్రైటిస్ సమస్యను మరింత తీవ్రం చేస్తాయని అనేక అధ్యయనాల్లో తేలింది. మరి హానీ తలపెట్టే ఆహారాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

ఆర్థ్రైటిస్ బాధితులు తినకూడదని ఆహారాలు..

**షుగర్..** ఆర్థ్రైటిస్‌తో బాధపడేవారు చక్కెరతో చేసిన పదార్థాలను తక్కువగా తినాలి. స్వీట్స్, ఐస్‌క్రీమ్, సోడా మొదలైన వాటికి దూరంగా ఉండాలి.

**ఫ్రై చేసిన పదార్థాలు..** ఫ్రై చేసిన ఆహారాలు, వేయించిన మాంసం, చల్లబడిన ఆహార పదార్థాలు, కాల్చిన ఉత్పత్తులు, ప్యాక్ చేసిన ఆహారం, చిరుతిళ్లు ఆర్థ్రైటిస్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. వీలైనంత వరకు వీటికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు నిపుణులు.

**ప్రాసెస్ చేసిన ఆహారం..** కొన్ని పరిశోధనల ప్రకారం రెడ్ మీట్, ప్రాసెస్ చేసిన మాంసం ఆర్థ్రైటిస్ సమస్యను మరింత తీవ్రం చేస్తుంది. ప్రాసెస్ చేసిన పాలు, పాల ఉత్పత్తులలోని ప్రోటీన్ కీళ్ల చుట్టూ ఉన్న కణజాలానికి ఇబ్బంది కలిగిస్తుంది. రెడ్ మీట్‌లో ఉండే సంతృప్త కొవ్వులు వాపును మరింత పెంచుతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి.

**ఒమేగా-6..** ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉండే పదార్థాలు అతిగా తీసుకోవద్దు. మొక్కజొన్న, కుసుమ, పొద్దుతిరుగుడు, వేరుశెనగ, సోయా నూనెలను అధికంగా తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పుల సమస్య మరింత పెరిగే అవకాశం ఉంది.

**సంతృప్త కొవ్వులు అధికంగా ఉండే ఆహారాలు..** సంతృప్త కొవ్వులు, అడ్వాన్స్‌డ్ గ్లైకేషన్ ఎండ్ ప్రొడక్ట్స్.. మయోన్నైస్, వనస్పతి, క్రీమ్ చీజ్, వెన్న, చీజ్‌లలో ఎక్కువగా ఉంటాయి. వీటికి దూరంగా ఉండటం మంచిది. వీటి వినియోగం పరిమితంగా ఉండాలి. లేదంటే ఆర్థ్రైటిస్ సమస్య మరింత పెరిగే ఛాన్స్ ఉంది.

**ఆల్కహాల్..** ఆల్కహాల్ ఆర్థ్రైటిస్ లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తుంది. ఈ కారణంగా ఆర్థ్రైటిస్ లక్షణాలు ఉన్నవారు మద్యపానాన్ని పరిమితం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

**గుడ్డు అధికంగా తినొద్దు..** సాధారణంగా గుడ్డు తింటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందనేది మనందరికీ తెలిసిందే. అయితే, ఆర్థ్రైటిస్‌తో బాధపడేవారు గుడ్డును అధికంగా తినొద్దని సూచిస్తున్నారు నిపుణులు. గుడ్డు సొనలో అధిక స్థాయిలో అరాకిడోనిక్ యాసిడ్ ఉంటుంది. ఇది కీళ్లలో మంట కలిగిస్తుంది. అందుకే కొడిగుడ్లను మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు.

**ఉప్పు తగ్గించాలి..** ఆహారాలలో ఉప్పు వినియోగాన్ని తగ్గించాలి. చీజ్, క్యాన్డ్ సూప్, రొయ్యలు, పిజ్జా, ప్రాసెస్ చేసిన ఆహారాలలో ఉప్పు శాతం ఎక్కువగా ఉంటుంది. వీటిని పరిమితంగా తీసుకోవాలి.

# 30 దాటాకా ముఖం డల్‌గా మారుతోందా?



30 ఏళ్ల తర్వాత చర్మ సంరక్షణ: 30 ఏళ్ల తర్వాత చర్మం కాంతి తగ్గడం ప్రారంభమవుతుంది. అందుకే ఈ వయసు తర్వాత చర్మానికి ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఈ వయసులో మహిళలు చర్మంపై పెద్దగా శ్రద్ధ చూపరు. అటువంటి పరిస్థితుల్లో 30 ఏళ్ల తర్వాత చర్మంలో లూజ్‌నెస్ ఏర్పడుతుంది, దాని వల్ల ముఖం అందం తగ్గిస్తుంది. 30ఏళ్లు పై బడినప్పుడు.. ముఖంపై ఫైన్ లైన్లు, రంధ్రాలు, డార్క్ పిగ్మెంట్లు, చర్మం నిస్తేజంగా కనిపిస్తుంది. చర్మం ఉత్పత్తి చేసే చర్మంలో నూనె లేదా సెబమ్ లేకపోవడంతో చర్మం పొడిబారిపోతుంది. ఇది చర్మంలో తేమ కారణంగా కూడా జరగవచ్చు. దానిని హైడ్రేట్ గా ఉంచడం చాలా అవసరం. దవడపై డార్క్ స్పాట్స్ మరియు మొ టిమలు ఏర్పడుతుంటాయి. హార్మోన్ల వైవిధ్యాలు లేదా పెరిగిన ఒత్తిడి స్థాయిలు సెబమ్ అధిక ఉత్పత్తికి కారణమవుతాయి, దీని ఫలితంగా దవడ లైన్ మొటిమలు ఏర్పడతాయి. అప్పుడే మీరు మీ చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవడం ప్రారంభించాలి. అందువలన ఈ సమయంలో చర్మం కోసం ప్రత్యేక శ్రద్ధ అవసరం.

మాయిశ్చరైజర్ వాడకం- 30 ఏళ్ల తర్వాత చర్మాన్ని మాయిశ్చరైజింగ్ చేయడం చాలా ముఖ్యం. మాయిశ్చరైజర్ చర్మానికి పోషణనిచ్చి చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. మీ చర్మ రకాన్ని బట్టి మాయిశ్చరైజర్‌ని ఎంచుకోండి. మాయిశ్చరైజర్‌ని ఉపయోగించడం వల్ల చర్మంలో తేమ అలాగే ఉంటుంది. ఇది ముడతల సమస్యను తొలగించడంలో సహాయపడుతుంది.

టోనర్ చర్మంపై టోనర్ ఉపయోగించడం చాలా ముఖ్యం. టోనర్ వాడకం వల్ల చర్మం లోపల ఉండే మురికిని శుభ్రపరుస్తుంది. చర్మం యొక్క pH స్థాయిని కూడా నిర్వహిస్తుంది. టోనర్ వాడకంతో చర్మం పొడిబారడం అనే సమస్య కూడా తొలగిపోతుంది. టోనర్ చర్మాన్ని శుభ్రపరచడం ద్వారా మెరిసేలా చేయడంలో సహాయపడుతుంది.

సీరం- సీరమ్ అప్లై చేయడం ద్వారా చర్మ కణాలు బాగుపడతాయి. రాత్రిపూట సీరమ్‌ను ఉపయోగించడం వల్ల అనేక చర్మ సమస్యల నుండి బయటపడవచ్చు. సీరమ్ చర్మానికి పోషణనిచ్చి మెరుస్తుంది.

సన్‌స్క్రీన్ ఉపయోగించండి- ముఖ సంరక్షణ కోసం సన్‌స్క్రీన్ ఉపయోగించడం అవసరం. సన్‌స్క్రీన్ ఉపయోగించడం వల్ల చర్మం దెబ్బతినకుండా చేస్తుంది.

# నిద్రపోయే ముందు ఈ పాలు తాగి, చలికాలంలో వ్యాధులకు చెక్ పెట్టండి

కొన్ని రోజుల్లో చలికాలం స్టార్ట్ అవుతుంది. ఈ కాలంలో ఆరోగ్య సమస్య లూ ఎక్కువనే చెప్పాలి. వింటర్‌లో జలుబు, దగ్గు, ఆస్తమా.. ఇలా రకరకాల ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయి. దీంతో ఏ పనీ చేయకముందే అలసట, నీరసం దరిచేరతాయి. ఈ సమస్యలకు చెక్ పెట్టడానికి ఇమ్యూనిటీని పెంచుకోవడం చాలా ముఖ్యం. శీతాకాలంలో అనారోగ్యాల బారిన పడకుండా.. ఓ ఆయుర్వేద డ్రింక్ మనల్ని రక్షిస్తుందని ఆయుర్వేద డాక్టర్ అపర్ణ పద్మనాభం అన్నారు. ఇది మన రోగ నిరోధక శక్తిని బలపరుస్తుందని చెప్పారు. ఈ డ్రింక్‌కు డాక్టర్ అపర్ణ పద్మనాభం 'స్పైసీ మిల్క్' అని పేరు పెట్టారు. దీన్ని రాత్రిపూట నిద్రపోయే ముందు తాగితే.. ఇమ్యూనిటీ పెరుగు తుందని, శరీరంలో వెడిని ఉత్పత్తి చేస్తుందని అన్నారు.



'స్పైసీ మిల్క్' తయారు చేసుకోవడానికి, ముందుగా మసాలా సిద్ధం చేసుకోవాలి. దీన్ని తయారు చేయడానికి ఐదు పదార్థాలు అవసరం. దీనికి 200 ml నెయ్యి, 300 గ్రాముల పసుపు, 50 గ్రాముల శొంఠి పొడి, 25 గ్రాముల నల్ల మిరియాల పొడి, 15 గ్రాముల దాల్చిన చెక్క పొడిని తీసుకో వాలి. దీన్ని ప్రిపేర్ చేయడానికి, ఒక మందపాటి గిన్నె తీసుకుని స్టౌ మీద పెట్టండి. దానిలో నెయ్యి వేసి, చిన్న మంట మీద వేడి చేయాలి. దానిలో పసుపు వేసి మూడు నిమిషాలు తిప్పండి. ఆ తర్వాత మిగిలిన మసాలా పొడులు వెయ్యండి. పసుపు వాసన పోయేంత వరకు, దాని రంగు మారే వరకు ఈ మిశ్రమాన్ని వేయించాలి. ఆ తర్వాత ఫ్లేమ్ ఆపేయండి.

**ఎలా తీసుకోవాలి..** రాత్రి నిద్రపోయే ముందు ఈ 1 టీస్పూన్ మిశ్రమాన్ని గోరువెచ్చని పాలలో వేసుకుని తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి రోజూ ఈ పాలు తాగితే ఇమ్యూనిటీ పెరుగు తుందని అంటున్నారు. ఈ ఇమ్యూనిటీ బూస్టింగ్ డ్రింక్ ఒక నెల రోజుల పాటు తాగితే.. చలికాలంలో వచ్చే వ్యాధులు మనల్ని యటాక్ చేయలేవని అన్నారు.

ప్రతిరోజూ ఈ 'స్పైసీ మిల్క్' తాగితే జలుబు, అలెర్జీలు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల నుంచి ఉపశమనం పొందవచ్చు.

# రోజూ ఉదయం ఈ జ్యూస్ తాగితే హైబీపీ తగ్గుతుంది



హైపర్‌టెన్షన్‌ను లెంట్ కిల్లర్ అని కూడా అంటారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా మరణాలకు హై బీపీ కారణమవుతోందని అధ్యయనాలు చెబుతున్నాయి. బిజీబిజీ లైఫ్‌స్టైల్, ఒత్తిడి, చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వంటి కారణాల వల్ల హైపర్‌టెన్షన్ సమస్య ఈ రోజుల్లో ఎక్కువైంది. చాలా సందర్భాలలో, హైపర్ టెన్షన్ పేషెంట్స్ ఈ సమస్యను లైట్‌గా తీసుకుని సరైన చికిత్స తీసుకోరు. హైబీపీని కంట్రోల్‌లో ఉంచుకోకపోతే హార్ట్ ఎటాక్, పెరిఫెరల్ వాస్కులర్ డిసీజ్, కిడ్నీ వ్యాధి, గర్భధారణ సమయంలో సమస్యలు, కంటి చూపు కోల్పోవడం, స్ట్రోక్, వాస్కులర్ డిమెన్షియా వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. 80/120 mmHg ఉంటే.. హైపర్‌టెన్షన్ నార్మల్‌గా ఉన్నట్లు. జీవనశైలి మార్పులు చేసుకుని, మంచి డైట్ ఫాలో అయితే.. హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ప్రముఖ డైటీషియన్ శ్వేతా షా హై బీపీని కంట్రోల్ చేసే ఎఫెక్టివ్ హోం రెమెడీని చెప్పారు. ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో బీట్‌రూట్ రసం తాగితే హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుందని శ్వేతా షా సూచించారు.

రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగితే.. సిస్టోలిక్ బ్లడ్ ప్రెజర్ యావరేజ్‌గా 4 నుంచి 5 పాయింట్లు తగ్గుతుంది. 2012లో అధ్యయనాన్ని గుర్తు చేస్తూ.. శ్వేతా షా ఈ ఎఫెక్టివ్ రెమిడీ మనతో పంచుకున్నారు. బీట్‌రూట్‌లో నేచ్యురల్‌గా . నైట్రేట్స్ ఉంటాయి. ఇవి శరీరంలోకి వెళ్లి నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. నైట్రిక్ ఆక్సైడ్ సహాయంతో.. రక్తాన్ని మోసే సిరలు రిలాక్స్ అవుతాయి. దీంతో హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుంది.

**ఎప్పుడు తాగాలి..?**

బీట్ రూట్ జ్యూస్‌ను ఎప్పుడైనా తాగొచ్చు. కానీ, ఉదయం ఖాళీ కడుపుతో, బ్రేక్‌ఫాస్ట్‌కు ఒక గంట ముందు బీట్ రూట్ జ్యూస్ తాగితే మంచి రిజల్ట్ పొందవచ్చు. బీట్ రూట్ జ్యూస్ తాగితే.. హైపర్‌టెన్షన్ కంట్రోల్ అవడంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. హెల్త్‌లైన్ ప్రకారం, బీట్ రూట్ జ్యూస్ తాగితే.. స్టామినా పెరుగుతుంది. డిమెన్షియా, అధిక బరువు, కొలెస్ట్రాల్, లివర్ సమస్యలు దూరం అవుతాయి.

# ఈ నూనె వాసన చూస్తే మెనోపాజ్ సమస్యలకు చెక్



మెనోపాజ్.. చాలా సంవత్సరాల పాటు క్రమం తప్పకుండా వచ్చిన నెలసరి ఆగిపోయే టైమ్. వరుసగా 12 నెలలు అంటే ఒక సంవత్సరం పాటు పీరియడ్స్ రాని స్త్రీలను మెనోపాజ్‌కు చేరుకున్నట్లు పరిగణిస్తారు.స్త్రీ పునరుత్పత్తి వయసు అయిపోయిందనడానికి ఇది సూచన. మెనోపాజ్ సాధారణంగా 47 నుంచి 53 సంవత్సరాల లోపు ఈ ప్రక్రియ జరుగుతుంది. మెనోపాజ్ యావరేజ్ వయసు 51 సంవత్సరాలు. మెనోపాజ్‌కి 5-7 సంవత్సరాలకు ముందు నుంచే మహిళల శరీరంలో కొన్ని మార్పుల వస్తూ ఉంటాయి. హార్మోన్ల స్థాయి కూడా నెమ్మదిగానే తగ్గుతుంది. ఆ సమయంలో పిట్యూటరీ గ్లాండ్ నుంచి గొనడోట్రోపిన్ లాంటి హార్మోన్ల విడుదల ఎక్కువై శారీరకంగా మార్పులు జరుగుతాయి. అండాశయాల నుంచి హార్మోన్ల విడుదల ఆగిపోవడం, ముఖ్యంగా ఈస్ట్రోజెన్ స్థాయి తగ్గడం వల్ల కొన్ని సమస్యలు కనిపిస్తూ ఉంటాయి. ఈ సమయంలో హార్మోన్లలో వచ్చే తేడాల కారణంగా శారీరక మార్పులు, మానసిక ఒత్తిడి, మూడ్ స్వింగ్స్, ఇతర సమస్యల వల్ల అలసట, నీరసం.. వంటివి తలెత్తుతాయి. ఈ సమయంలో శరీరం నుంచి వేడి ఆవిర్లు, రాత్రి సమయాల్లో చెమటపట్టి నిద్రకు దూరంకావడం వంటి సమస్యలూ ఇబ్బంది పెడుతూ ఉంటాయి. ఈ లక్షణాలు వారి రోజూ వారీ పనితీరును ప్రభావతం చేస్తాయి.

మెనోపాజ్ లక్షణాల నుంచి ఉపశమనం పొందడానికి అనేక మార్గాలు ఉన్నాయి. ఎసెన్షియల్ ఆయిల్స్ మెనోపాజ్ లక్షణాలను తగ్గించడానికి సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నూనెలు హార్మోన్లను సమతుల్యం చేయడంలో, కార్టిసాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. అమెరికన్ ఆల్టర్నేటివ్ మెడిసిన్ నిపుణుడు డాక్టర్ జోసెఫ్ మెర్కోలా మెనోపాజ్ లక్షణాల నుంచి ఉపశమనం ఇచ్చే కొన్ని ఎసెన్షియల్ ఆయిల్స్‌ను మనతో పంచుకున్నారు. మెనోపాజ్ దశకు చేరుకున్న మహిళలు, ఈ ఎసెన్షియల్ ఆయిల్స్ వాసన చూస్తే మంచిదని అన్నారు.

క్లారీ సేజ్ ఆయిల్ PMS నొప్పిని, వేడి ఆవిర్లను తగ్గిస్తుంది. మానసిక ఒత్తిడి, మూడ్ స్వింగ్స్ కంట్రోల్ చేస్తుంది. క్లారీ సేజ్ ఆయిల్ వాసన చూస్తే హార్మోన్ల సమతుల్యతను మెరుగుపడుతుంది. మీరు మెనోపాజ్ లక్షణాలతో ఇబ్బంది పడుతుంటే.. మీరు స్నానం చేసే నీళ్లలో 2 లేదా 3 చుక్కలు క్లారీ సేజ్ ఆయిల్ వేసుకుని స్నానం చేస్తే మంచి రిజల్ట్స్ ఉంటాయి.

**జెరేనియం ఆయిల్..** జెరేనియం ఆయిల్.. హార్మోన్లను సమతుల్యం, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. ప్రీమెనోపాజ్ సమయంలో నెలసరి సక్రమంగా వచ్చేలా చేస్తుంది. వీకు ఒత్తిడి నుంచి వెంటనే రిలీఫ్ రావాలంటే.. మీ కర్చీఫ్‌లో రెండు చుక్కల జెరేనియం ఆయిల్ వేసుకుని పీల్చండి.

**లావెండర్ ఆయిల్..** మెనోపాజ్ సమయంలో సంభవించే హార్మోన్ల మార్పుల వల్ల నిద్ర సమస్యలు, డిప్రెషన్ ఎక్కువ అవుతాయి. లావెండర్ ఆయిల్ నిద్రను ప్రోత్సహిస్తుంది, మిమ్మల్ని రిలాక్స్ చేస్తుంది. లావెం డర్ ఆయిల్ హార్మోన్లను సమతుల్యం చేయడానికి, ఇన్ఫ్లమేషన్ తగ్గించడానికి సహాయపడుతుంది. లావెండర్ ఆయిల్ వాసన పీలిస్తే.. మెనోపాజ్ వల్ల వచ్చే తలనొప్పి, గుండె దడ తగ్గుతాయి.

పైన్ ఆయిల్ ఎముకల నష్టాన్ని తగ్గించడానికి, ఆస్టియోపోరోసిస్ సమస్య నుంచి రక్షిస్తుంది. పైన్ బెరడు సారం ఆక్సిడేషన్ ఒత్తిడి, వేడి ఆవిర్లను తగ్గిస్తుంది.

**రోజ్ ఆయిల్..** ఈ నూనె గర్భాశయాన్ని బలోపేతం చేయడానికి సహాయపడు తుంది. రోజ్ ఆయిల్ మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. వేడి ఆవిర్లను తగ్గిస్తుంది. ఈ నూనె హైపర్‌టెన్షన్‌ను తగ్గించడంలోనూ సహాయ పడుతుంది. మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. రోజ్ ఆయిల్ వాసన చూస్తే.. మీకు ప్రశాంతంగా నిద్రపడుతుంది.

## శ్రీ జగన్నాథ్ ను దర్శించుకున్న భరత్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ మంగళవారం రాత్రి జగన్నాథ స్వామి తిరుగు రథయాత్రలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి భరత్ కుమార్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భరత్ తో పాటు వైసిపి నాయకులు కేఎం నాయుడు, దాడి నారాయణరావు, బొడ్డేడ శివ, జాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## జగన్నాథ్ రథయాత్ర గురించి విషయాలు

1) పూరి మందిరం పేరు ఏమిటి?( **శ్రీ మందిరం** )
2) రథయాత్ర ప్రారంభమయ్యే తొలితిధి ఏది? ( **ఆషాడ శుద్ధ విదియ** )
3) పూరీ మందిరాన్ని వదిలి ఈ తొమ్మిది రోజులు జగన్నాథుడు కొలువై ఉండే మందిరం పేరేమి?( **గుండిచా** )
4) జగన్నాథుడు పయనించే రథం పేరేమి? **(నంది ఘోష)**
5) జగన్నాధుని రథం ఎత్తు ఎంత?( **23 గజాలు**)
6) జగన్నాధుని రథచక్రాలు ఎన్ని?**(18)**
7) బలబద్రుని రథం పేరేమిటి?( **తాళద్వజం** )
8) బలబద్రుని రథం ఎత్తు ఎంత?(**22 గజాలు** )
9) బలబద్ధుని రవి చక్రాలు ఎన్ని?**(16)**
10) సుభద్రాదేవిని తీసుకొని వచ్చే రథం పేరేంటి? ( **దర్పదలన**)
11) సుభద్రా దేవి రథం ఎత్తు ఎంత?(**21 గజాలు**)
12) సుభద్ర దేవి రథం చక్రాలు ఎన్ని?(**14**)
13) జగన్నాథ రథ తయారీ ప్రక్రియ పేరేమిటి? **(రధ ప్రతిష్ట)**
14) రథయాత్రమార్గాన్ని ఏమని పిలుస్తారు?(**బడదండ** )
15) రథాలపై రెపరెపలాడే జెండాలను ఏమంటారు? ( **పావన బాణా** )
16) జగన్నాథ రథ తయారీలో పాల్గొనే వడ్రంగులు ఎంతమంది? (**60 మంది**)
17) జగన్నాథ రథం పై వేసే అలంకరణ వస్త్రాన్ని ఏమంటారు? ( **చాంద్వా** )
18) అలంకరణ వస్త్రాన్ని కుట్టే దర్జీలు ఎంతమంది?(**14 మంది**)
19) జగన్నాధ రథ అలంకరణ కోసం ఉపయోగించే వస్త్రం ఎన్ని మీటర్లు?(**1200**)
20) రథయాత్రకు సేవ చేయడానికి శిక్షణ పొందే వారిని ఏమంటారు? (**దైవపతులు**)
22) రథయాత్రకు ముందు మార్గాన్ని శుభ్రం చేసే ప్రక్రియ ను ఏమంటారు? (**చెరాపహారా** )
23) రధాన్ని లాగడాన్ని ఏమంటారు?( **రాధా తానా**)
24) జగన్నాధుని ప్రథమ సేవకుడు ఎవరు?( పూరి రాజు )
25) జగన్నాథ ప్రసాదాన్ని తయారు చేసేది ఏ కులము వ్యక్తి? ( **మంగలి**)
26) ప్రసాద తయారీలో వినియోగించే పాత్ర ఏ లోహం? (**మట్టి**)
27)జగన్నాధుని విగ్రహం ఏ లోహంతో తయారవుతుంది? (**దారు/చెక్క**)
28) జగన్నాథ రథయాత్ర కొనసాగేదూరం ఎంత? ( **రెండున్నర కిలోమీటర్లు** )

## టీటీడీ జేఈవోగా వెంకయ్య చౌదరి నియామకం

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నూతన జేఈవోగా చిరుమామిళ్ల వెంకయ్య చౌదరి నియమితులయ్యారు. అయన 2005 బ్యాచ్ ఐఆర్ఎస్ అధికారి. వెంకయ్య చౌదరిని డిప్యుటేషన్ పై పంపాలన్న రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తికి కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో ఆయన డిప్యుటేషన్ పై ఏపీలో మూడేళ్ల పాటు పనిచేయనున్నారు. ఆయన గతంలో ఏపీ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్ చైర్మన్, ఎండీగా పనిచేశారు.

అటు, 2006 బ్యాచ్ ఐపీఎస్ అధికారి ఆకె రవికృష్ణను కూడా కేంద్రం ఏపీకి పంపించింది. రవికృష్ణ ప్రస్తుతం కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరోలో డిప్యూటీ డైరెక్టర్ గా ఉన్నారు. ఆకె రవికృష్ణ గతంలో కర్నూలు జిల్లా ఎస్పీగా వ్యవహరించారు.

## సీనియర్ సిటిజన్లకు రైల్వే ఛార్జీల రాయితీ ఏర్పాటు చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సీనియర్ సిటిజన్లకు రైలు ఛార్జీల్లో రాయితీ కల్పించా లని ఆల్ ఇండియా రైల్వే రిటైర్డ్ పెన్షనర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షు డు కేవీ రమణరావు ప్రధాని మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌లను కోరారు.

ఇతర 2021 కోట్ల మహమ్మారి సమయంలో రైల్వే మంత్రిత్వ శాఖ ఈ రాయితీని నిలిపివేసిందని గుర్తుంచుకోండి! దీని వల్ల నేడు చాలా మంది సీనియర్ సిటిజన్లు ఒక చోటు నుంచి మరో చోటుకు వెళ్లలేకపోతున్నారు. ఈ అంశంపై రైల్వే మంత్రిత్వ శాఖ ప్రత్యేక నిర్ణయం తీసుకోవచ్చని భావిస్తున్నారు.

# పోలవరం ప్రాజెక్టు మీద న్యాయ విచారణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న పోలవరం ప్రాజెక్టు మీద న్యాయ విచారణ చేయాలి అని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ పేర్కొన్నారు.

విశాఖపట్నం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఆయన బుధ వారం మీడియాతో మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు 40 ఏళ్ల క్రితం సీఎం అంజయ్య హయాంలో శంఖు స్థాపన జరిగింది. కాగా, 2004 నుంచి పనులు వేగవంతం అయ్యాయి అని గుర్తు చేశారు. అప్పటి సీఎం వైఎస్ఆర్ హయంలో పోలవరం కుడి, ఎడమ కాలువ నిర్మాణంలో ఎన్ని కోట్లు ఖర్చు చేశారు. రోశయ్య హయాంలో ఖర్చు చేయలేదు అన్నారు. తరువాత సీఎం కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో ఎవరికీ కాంట్రాక్ట్ లు ఇచ్చారు అని ప్రశ్నించారు. చంద్ర బాబు నాయుడు హయాంలో 2014 నుంచి 2019 వరకు ఎంత ఖర్చు చేశారు. సిఎం జగన్ హయాంలో ఎంత ఖర్చు చేశారు. తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టు మీద విచారణ చేపట్టారు. పోలవరం ప్రాజెక్టు మీద ఇప్పటి వరకు ఎంత ఖర్చు చేశారు అని ప్రశ్నించారు. పోలవరం మీద కూడా న్యాయ విచారణ చేయాలి అని కోరారు. ఇప్పటి వరకు సుమారుగా రూ.40 వేల కోట్లు ఖర్చు చేసి వుంటారు.ఇప్పటికే నిర్మాణం పూర్తయి వుండాలి. గత నలుగురు సీఎంల హయాంలో ఎంత ఖర్చు చేశారు అన్నది వెల్లడించాలని డిమాండ్ చేశారు. విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్ ఎంతో మంది ప్రాణ త్యాగ ఫలితమే అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపేల మంచి నిర్ణయం తో వుంది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదు అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని మోడీ కూడా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయలేరు. ఈ విషయంలో తాము ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ తో చర్చించాను అన్నారు. తిరుపతి ఎయిర్ పోర్టు కూడా ప్రైవేటీకరణ సన్నాహాలు చేస్తున్నారు అన్నారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమార స్వామి పర్యటనతో ఏమి వొరిగేది లేదు. ఎర్ర మట్టి దిబ్బలు పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీదనే వుందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కేంద్రంలో వున్న ఎన్ డి ఎ ప్రభుత్వం టైటానిక్ నౌక వంటిది ఇది మునిగిపోవడం ఖాయం. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో కూటమి ప్రభుత్వం ఐదేళ్లు సుభిక్షంగా ఉంటుంది అన్నారు. వైసిపి నేత విజయ సాయి రెడ్డి వ్యవహారం మీద ప్రశ్నించగా, రాజకీయ నాయకులు పరువు, ప్రతిష్టలు కాపాడుకోవాలి అని వ్యాఖ్యానించారు. వైసిపి నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి వలసలు పరిమితంగానే అనుమతి ఇస్తారు అని అన్నారు.

మీడియా సమావేశంలో విశాఖ జిల్లా కాంగ్రెస్ నాయకుడు జీ.సూర్యారావు పాల్గొన్నారు.

## రిపోర్టర్ కృష్ణకు అండగా గంట్ల శ్రీనుబాబు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రోడ్డు ప్రమాదంలో గాయపడి నడవలేని స్థితిలో ఉన్న సీనియర్ జర్నలిస్ట్ గాజువాక ఆంధ్ర పదం ఇంచార్జ్ కృష్ణకు ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు, వీ జే ఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు కొంత ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. ఈ సంధర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్ట్ సోదరులకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు అందిస్తానని అన్నారు.

గాజువాక జర్నలిస్ట్ లు కృష్ణ ను కలిసి ఐదు వేలు రూపాయిలను అందచేశారు..... కృష్ణను పరామర్శించిన వారిలో హెచ్ఎంటీవీ ప్రకాష్, ఐ న్యూస్ మూర్తి, గ్రీన్ ఇండియా గౌతమ్, సుమన్ టీవీనాయుడు, ఆంధ్రప్రభ శిరీష, వైజాగ్ లోకల్ టీవీవసంత్, వన్ టీవీ ఆంజనేయులు, జిల్లా వాణి సురేష్, ఫోర్ సైడ్స్ టీవీ రమణ, ఫ్యూచర్స్ ఇండియా జోగారావు, జననేత మూర్తి, దాడి సంతోష్ లీడర్, శివ B న్యూస్, మిర్రర్ మైండ్ రిపోర్టర్ తదితరులు పాల్గొన్నారు....

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా మండలి బుద్ధప్రసాద్?

**విజయవాడ, (ఆర్ఎన్ఐ):** మాజీ మంత్రి, మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ ని ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా నియమించే అవకాశాలున్నట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఎన్ డి ఎ కూటమిలోని జనసేన పార్టీ తరపున పోటీచేసి అవనిగడ్డ నియోజకవర్గం నుండి నాల్గవ సారి భారీ మెజారిటీ తో ఎన్నికైన బుద్ధప్రసాద్ వైఎస్సార్ ప్రభుత్వంలో రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమ అభివృద్ధి శాఖా మంత్రిగా పని చేశారు. అయన హయాంలో" పశుక్రాంతి," "మత్స్య క్రాంతి" పథకాలు ప్రవేశపెట్టిన పాడిరైతులకు, మత్స్య పెంపకందార్ల అభివృద్ధికి ఎంతో తోడ్పాడ్డారు .అంతర్జాతీయ ప్రమాణాలతో పశువుల పరిశోధనా కేంద్రాలను తొలుత కడప జిల్లా పులివెందులలోను, తరువాత హైదరాబాద్, విజయవాడలలోనూ ప్రారంభించారు.



మండలి బుద్ధప్రసాద్

రాష్ట్ర విభజన జరిగిన తీరుపై నిరసనగా బుద్ధప్రసాద్ తెలుగుదేశం పార్టీలో చేరి 2014 లొ అవనిగడ్డనుండి తెలుగుదేశంపార్టీ అభ్యర్ధిగా పోటీ చేసి విజయం సాధించారు.

మారిన రాజకీయ పరిస్థితులతో 2024 లొ జరిగిన ఎన్నికల్లో జనసేన పార్టీలో చేరి కూటమి అభ్యర్ధిగా భారీ విజయం సాధించారు. దీనితో అయన 1999, 2004, 2014, 2024 ఎన్నికల్లో అవనిగడ్డనుండి నాలుగు సార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. తెలుగు భాషఅభివృద్ధికి దేశవిదేశాల్లో అయన చేసిన సేవలు అమోఘం.

కాబినెట్ మంత్రిగాను, 2014 నుండి డిప్యూటీ స్పీకర్ గాను పనిచేసిన బుద్ధప్రసాద్ కి శాసనసభ నియమ నిబంధనల మీద పూర్తీ అవగాహన వుంది. 2024 ఎన్నికల్లో భారీ విజయం సాధించిన ఆయనకు మంత్రి పదవి వస్తుందని భావించినప్పటికి, కూటమి దామాషా,ప్రాధాన్యతల దృష్ట్యా వీలు కాలేదని అయితే ప్రస్తుతం డిప్యూటీ స్పీకర్ గా ఆయనకు వున్న అపార అనుభవం దృష్ట్యాను, జనసేన పార్టీ తరపున తిరిగి మండలి బుద్ధప్రసాద్ ని అంద్రప్రదేశ్ అసెంబ్లీ కి డిప్యూటీ స్పీకర్ గా ఎంపిక చేసేందుకు అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.పైగా స్పీకర్ పదవి టీడీపీ కి చెందిన అయ్యన్నపాత్రుడికి ఇప్పటికే కేటాయించగా జనసేన పార్టీ దామాషాలా డిప్యూటీ స్పీకర్ గా అంతకు ముందు కూడా ఎంతో అనుభవం వున్న బుద్ధప్రసాద్ ని ఆ పదవికి ఎంపిక చేసే అవకాశం ఉందని రాజకీయ నిపుణులు విశ్లేషస్తున్నారు.

## మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిని సందర్శించిన కేంద్ర ఆరోగ్య శాఖామంత్రి అపూర్వ చంద్ర



**విజయవాడ, (పీఐబీ):** మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలందించేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి అపూర్వ చంద్ర అధికారులకు సూచించారు. మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిని సందర్శించిన ఆయన ఎయిమ్స్ పదవ స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించి, రోగులతో మాట్లాడిన ఆయన, ఎయిమ్స్ లో అందుతున్న సేవల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు.

ఎయిమ్స్ లో నూతనంగా ప్రవేశపెట్టిన పలు సేవలను కేంద్ర కార్యదర్శి ఈ సందర్భంగా ప్రారంభించారు. తక్కువ ధరకే నాణ్యమైన మందులను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి పరియోజన కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. సెంట్రల్ స్టెరాయిల్ సప్లై విభాగాన్ని, క్రిటికల్ కేర్ యూనిట్ ను కూడా ఆయన ప్రారంభించారు.

అనంతరం మంగళగిరి గణపతినగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన రాష్ట్రంలోనే తొలి ఎన్క్వాస్ సర్టిఫికెట్ పొందిన ఈ కేంద్రంలో అందుతున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎయిమ్స్ లో అందుబాటులోకి తీసుకువచ్చిన సౌకర్యాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.

# అర్హత లేని వారికి అకౌంట్స్ బాధ్యత అప్పగించారు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ ఆఫీసు నందు అనేకమైనటువంటి ఫైల్స్, స్కానర్, ఏసీలు మరియు కంప్యూటర్ , షార్ట్ సర్క్యూట్ ద్వారా కాలిపోవటానికి విడ్డూరంగా ఉన్నది అని యూని వర్సిటీలో జరిగిన అనేక రకమైన అడ్డగోలు విధానాలకు నిలయంగా ఉన్న సైన్స్ మరియు టెక్నాలజీ కాలేజ్ ప్రిన్సిపల్ ఆఫీస్ ఎదుట ధర్నా కార్యక్రమం ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జరిగినది ముఖ్యంగా గత ప్రిన్సిపల్ అయినటువంటి ప్రొఫెసర్ కె శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో అనేక రకమైనటువంటి అడ్డగోలు , దొడ్డి దారిన రీసెర్చ్ అడ్మిషన్లు జరిగినట్టుగా తెలుస్తుంది. దీనికి ఉదాహరణగా లక్ష్మీపార్వతి ప్రొఫెసర్ గా, గైడ్స్ అలాట్మెంట్, మాజీ రిజిస్టర్ ప్రొఫెసర్ జేమ్స్ స్టీఫెన్ రీసెర్చ్ అడ్మిషన్ మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్లో మాజీ ఎంపీ ఎంవీవి సత్యనారాయణ రిసెర్చ్ అడ్మిషన్ ఇవి ఒక ఉదాహరణ మాత్రమే. దానికి కారణం ఎన్న TDR హబ్ నీ రద్దు చేయాలి.మరియు ఫ్రీ పిహెచ్డి ఎగ్జామ్ కూడా కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ మరియు

కాన్ఫిడెన్షియల్ సెక్షన్ కు తెలియకుండా హబ్ ద్వారా పరీక్షలు నిర్వహించటానికి సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రధాన కారణంగా ఆరోపిస్తున్నారు. సైన్స్ కాలేజ్ ఎకౌంట్స్ కూడా అప్పటి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె శ్రీనివాసరావు కాకుండా అర్హత లేని ఇద్దరూ అసిస్టెంట్ ప్రిన్సిపాల్ చూసినట్టుగా తెలుస్తుంది. ఈ విధంగా అకౌంట్స్ అన్నీ కూడా తప్పులు తడకలుగా ఉన్నాయని అనేకమంది ఆరోపిస్తున్నారు. ఏయూ అధికారులను

కూడా తప్పుదోవ పట్టించినట్టుగా తెలుస్తుంది. సైన్స్ కాలేజీలోని ఫైల్స్ ని తగలబెట్టారా లేదా నిజంగానే షార్ట్ సెక్యూరిట అనే అనే అనుమానాలు విద్యార్థులు పరిశోధకులు అభిప్రాయ పడు తున్నారు. ప్రిన్సిపాల్ గా ప్రొఫెసర్ కే శ్రీనివాసరావు సైన్స్ కాలేజ్ హాస్టల్ మేనేజ్మెంట్, స్టాఫ్ క్వార్టర్స్ మేనేజ్మెంట్, యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ గా కూడా వ్యవహరిస్తున్నారు పై అంశంల పై న్యాయ విచారణ జరిపించవలసిందిగా ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిరక్షణ సమితి కోరుచున్నది. సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలోనే హాస్టల్ యొక్క మేనేజ్మెంట్ నడుస్తున్నది అందువల్లనే హాస్టల్ ఫీజులు కూడా అధికంగా పెరగటానికి ప్రిన్సిపాల్ గారి అవినీతి ఒక కారణమని విద్యార్థులు వాపోతున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం సురేష్ మీనన్ డాక్టర్ పొన్నాడ శ్రీనివాస్ డాక్టర్ దాస్, డాక్టర్ భాను డాక్టర్ సూరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరుని ఆలయంలో ప్రారంభమైన పవిత్రోత్సవాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని ప్రసిద్ధి చెందిన దేవుని గుమ్మం శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి బుధవారం నుండి పవిత్ర ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆలయ ప్రధాన అర్చకులు పులఖండం విజయబాబు పులఖండం గిరిబాబు ఆధ్వర్యంలో మొదటి రోజు ఆలయ మండపంలో సంకల్పం, దీక్షాధారణ, పంచగవ్య, ప్రాశన, మృత్సం గ్రహణం పూజలతో ప్రారంభ మయ్యాయి. ఈ కార్యక్రమం లో ఆలయ పర్యవేక్షకులు సకల గోవిందరావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి రాజ సులోచన, పులఖండం ప్రసాద్ బాబు, పులఖండం రాజేష్ బాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ జగన్నాధుని నవరాత్రి మహోత్సవాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** హరేకృష్ణ సత్సంగ ఆశ్రమం ఆధ్వర్యంలో డైట్ ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా బైపాస్ రోడ్డు సమీపంలో గల శ్రీ జగన్నాధ మందిరం లో నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఏకాదశి పర్వదినాన తిరుగు రథయాత్ర పట్నంలోని పలు ప్రాంతాల నుంచి అనేకమంది భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారని దుర్లభ కృష్ణ ప్రేమదాస్ తెలియపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో హరేకృష్ణ గోలోక ధామ్ మందిర్ నిర్మాణం కానుందని ఇది మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికే తలమాణికం అని తెలిపారు ప్రస్తుతం నిర్మించిన జగన్నాధ మందిరమునందు నిత్యం పూజలు నిర్వహిస్తూ అనేక సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నారు .భక్తుల దర్శనార్థకం శ్రీ జగన్నాధ బలబద్ర సమేత సుభద్ర దేవిలు సోనావేష్ బంగారు అలంకరణ



రూపంలో ఇప్పటికే హరే కృష్ణ సత్సంగం ఆశ్రమంలో వేంచేసి ఉన్నారు భక్తులు భజన కార్యక్రమాలతో పాటు భగవద్గీత, స్వామి వారి ప్రవచనాలలో పాల్గొని ప్రతి ఆదివారం మధ్యాహ్నం మహా ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపడుతున్నామని సేవలో భక్తులు స్వామివారికి ఎల్లవేళల సేవలో తరించాలని కోరారు.

# శ్రీ జగన్నాథ స్వామి హుండీ ఆదాయం 13 లక్షలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి గవరపాలెం అగ్రిమరిచెట్టు వద్ద కొలువైన శ్రీ జగన్నాథ్ స్వామివారి రథయాత్ర మహోత్సవాలు పూర్తి అయిన సందర్భంగా బుధవారం ఆలయ మండపంలో భక్తుల హుండీ లెక్కించారు. భక్తులు హుండీ , దర్శనం టికెట్లు ద్వారా పది రోజులకు వచ్చిన ఆదాయం 13 లక్షల ఒక వెయ్యి 385 ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమం ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి (వైభవ్) ఆలయం ఈవో రాజ సులోచన, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ,డైరెక్టర్లు. బొండా రమేష్, అనకాపల్లి మోహన్ రావు, బోడ్డేడ వెంకట చలపతిరావు, కాండ్రేగుల వెంకట వీర అప్పారావు, బుగత కోటేశ్వరరావు, యల్లమల్లి ధనలక్ష్మి, బుద్ద లక్ష్మీ అప్పారావు, శరగడం కృష్ణ , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్య పింఛన్ కు అర్హులుగా గుర్తించండి
### తెదేపా రాష్ట్ర అధ్యక్షుడుని కోరిన విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులు




**గాజువాక, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు గాజువాక శాసన సభ్యుడు పల్లా శ్రీనివాసరావుని కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.విశ్రాంత కార్మికులకు కనీస పెన్షన్ 2014 నుంచి నేటి వరకు వెయ్యి రూపాయలు మాత్రమే ఇస్తున్నారని దీని వలన ప్రతినెలా ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు.నాటి నుంచి ఈ విషయమై పలు దఫాలుగా ప్రభుత్వంతో చర్చించినా న్యాయం జరగలేదని,ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వంలో నైనా తమ సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే ఆశాభావంతో ఉన్నామని వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛన్ మొత్తాన్ని పెంచారని,ఇదే సందర్భంలో విశ్రాంత కార్మికుల అవసరాన్ని గుర్తించి తమను కూడా వృద్ధాప్య పింఛన్ కు అర్హులుగా అర్హులుగా గుర్తించేలా ముఖ్యమంత్రి చర్చించి న్యాయం చేయాలని కోరారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళతానని వారికి హామీ ఇచ్చారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వివికె రాయ్,ప్రధాన కార్యదర్శి కెఆర్ ఆంజనేయులు,కెవిఆర్కె ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# విశాఖ లో మరో దారుణం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బరితెగిస్తున్న టీడీపీ మందుబాబులు. మొన్న కానిస్టేబుల్ అప్పారావు ఘటన మరవకముందే తాజాగా మరో ఘటన. ట్రాఫిక్ పోలీసులు పై వీరంగం సృష్టించిన టీడీపీ అధికార పార్టీ నేతలు. నేను మంత్రి గారు తాలూకా అంటూ హల్చల్. అర్ధరాత్రి మద్యం మత్తులో పోలీసుల పై మందుబాబులు వీరంగం. మద్దిలపాలెం నడిరోడ్డుపై పోలీసులపై నానా దుర్భాషలు. ట్రాఫిక్ పోలీసులతో అధికార పార్టీ నేతల వాగ్వాదం. కేంద్ర,రాష్ట్ర మంత్రుల పేరుతో పోలీసులకు బెదిరింపు. మద్దిలపాలెం సిగ్నల్ జంక్షన్ వద్ద హైడ్రామా. తాగి కారు నడిపిన సదరు వ్యక్తులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు. ఎస్సై,సీఐ, సీపీలను వీఆర్ కు పంపిస్తామని వార్నింగ్ ఇచ్చిన నేతలు. టిడిపి నేతల పై చర్యలు తీసుకునేందుకు సీపీ మౌనం.

# సిపిఎస్ రద్దు చేయాలి - పిఆర్సిని నియమించాలి: ఏపీటీఎఫ్

**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలు ఎదురుచూస్తున్న పి.ఆర్.సి కొరకు వెంటనే కసరత్తు ప్రారంభించాలని ఈలోగా మధ్యంతర భృతిని ప్రకటించాలని నూతనంగా ఏర్పడిన ప్రభుత్వాన్ని ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పల భానుమూర్తి కోరారు. ఈరోజు ఆయన శ్రీకాకుళం జిల్లా ఏపీటీఎఫ్ సబ్ కమిటీ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని పాఠశాలలలో ఆంగ్ల మాధ్యమానికి సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించాలని, ఉన్నత పాఠశాలలో విలీనం చేసిన మూడు నాలుగు ఐదు తరగతులను తిరిగి మాతృ ప్రాథమిక పాఠశాలలో కలపాలని ఆయన నూతనంగా ఏర్పడిన ప్రభుత్వాన్ని కోరారు. దీనికి కారణం అయిన జీవో నెంబర్ 117ను తక్షణమే రద్దు చేయాలని ఆయన కోరారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం విద్యా ఉపాధ్యాయ రంగాల సంస్కరణలను చేపడుతుందని సభకు అధ్యక్షత వహించిన ఏపీటీఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు మజ్జి మదన్మోహన్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఏపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎస్ వి అనిల్ కుమార్ మాట్లాడుతూ సీబీఎస్ఈ సిలబస్ ను సీబీఎస్సీ పాఠశాలలకు పరిమితం చేసి మిగిలిన అన్ని పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ సిలబస్ను ప్రవేశపెట్టాలని కోరారు. తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించాలని, ఉపాధ్యాయులకు బోధ నేతర పనులను అప్పగించవద్దని ఆయన కోరారు. సిపిఎస్ ను రద్దు చేయాలని, పాత పెన్షన్ విత్తనాన్ని పునరుద్ధరించాలని, ఆయన కోరారు. జిల్లా శాఖ అధ్యక్షులు మజ్జి మదన్ మోహన్ అధ్యక్షతన స్థానిక పిఎస్ఎన్ఎం ఉన్నత పాఠశాలలో లో నిర్వహించబడిన ఏపీటీఎఫ్ శ్రీకాకుళం జిల్లా సబ్ కమిటీ సమావేశంలో ముందుగా సంతాప తీర్మానాలను ఆమోదించారు.




సమావేశంలో కార్యదర్శి నివేదికను ప్రధాన కార్యదర్శి ఎస్ వి అనిల్ కుమార్ ప్రవేశపెట్టారు. గత ఐదేళ్లలో ప్రభుత్వాలు, అధికారులు ఉద్యోగ ఉపాధ్యాయులు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న సందర్భంగా నిరంతరాయంగా ఏపీటీఎఫ్ ఉద్యమ కాగడాగా నిలబడిందని, గత 76 ఏళ్లుగా ప్రభుత్వాల నిర్బంధాలను ఎదుర్కొంటూ విద్య, ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి సలుపుతున్న సంస్థ ఏపీటీఎఫ్ అని పేర్కొన్నారు. అధ్యక్షులు జిల్లా సబ్ కమిటీ మెంబర్లు, రాష్ట్ర కౌన్సిలర్లు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం తక్షణమే ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలకు మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు సానుకూలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలతో సమన్వయ పరుచుకుని విద్య ఉద్యోగ రంగాల సమస్యలను పరిష్కరించాలని ఆశ భావం వ్యక్తం చేశారు. విద్యారంగ ప్రగతి కోసం, విద్యారంగ సమున్నత లక్ష్యాల కోసం ఏపీటీఎఫ్ ఎప్పుడూ ముందుండి పనిచేస్తుందని సభ్యులు అందరూ అభిప్రాయపడ్డారు. సమావేశంలో 117 జీవోను తక్షణమే రద్దు చేయాలని, పాఠశాలలో తెలుగు ఆంగ్లమాధ్యమాలు సమాంతరంగా కొనసాగించాలని, ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిటీని నియమించాలని, పి ఆర్ సి నివేదిక వచ్చేలోగా మద్యంతర భృతిని ప్రకటించి అమలు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ ప్రకటించి అమలు చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, సర్వీసు రూల్స్ ప్రకటించి అమలు చేయాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించవద్దని, వివిధ యాజమాన్యాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని, మున్సిపల్ కార్పొరేషన్ యాజమాన్యంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పిఎఫ్ సమస్య, సర్వీసు సమస్యలు పరిష్కరించాలని పలు తీర్మానాలు ఆమోదించారు.

ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖ అధ్యక్షులు మజ్జి మదన్మోహన్, ప్రధాన కార్యదర్శి ఎస్ వి అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు పి అప్పలనాయుడు, జి భీమారావు, కే గోపికృష్ణ, బి నేతాజీరావు (ప్రత్యేక ఆహ్వానితులు) కార్యదర్శులు, చావలి శ్రీనివాస్, ఎస్ చాణిక్య, వి నవీన్ కుమార్, దాసరి రామ్మోహనరావు, పి తిరుమల రావు,, రాష్ట్ర కౌన్సిలర్లు, బి సుభాష్ బాబు, పైడి శ్రీరామమూర్తి,, కె విజయ కుమార్, ఎన్ నీలా మోహన్, కె శాంతారామ్, ఆడిట్ కమిటీ కన్వీనర్ టి సూర్యనారాయణ, ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్ శంకర్రావు , ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు పి.లక్ష్మణరావు, ఏపీటీఎఫ్ పూర్వ ఉపాధ్యక్షులు బి ప్రభావతి, రాష్ట్ర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# డైట్ లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యపై అవగాహన సదస్సు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) అటానమస్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యపై మంగళవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు జే ఎన్ టి యు పులివెందుల ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి మరియు ప్రొఫెసర్ జీవి. నగేష్ కుమార్ హు ముఖ్యఅతిథిగా విచ్చేశారు . ముందుగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని వాటిని విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ వైకుంఠ రావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ రంగంలో అనేక నూతన ఆవిష్కరణలు జరుగుతున్నాయని, వాటిపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని, తద్వారా ఉద్యోగావకాశాలు మెరుగుపరచుకోవాలని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్



డాక్టర్శ్యాం ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న కాలంలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కి డిమాండ్ పెరుగుతుందని, అన్ని రంగాల్లోనూ ఎలక్ట్రికల్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయని తెలిపారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ గోపాలమ్మ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు టెక్నికల్ స్కిల్స్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపరచుకోవాలని శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న నూతన టెక్నాలజీలను నేర్చుకుంటూ విద్యార్థులు ప్రతిభను మెరుగుపరచుకోవాలని తద్వారా ఉన్నత స్థాయిని సాధించాలని తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ నగేష్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యసిస్తూ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ రంగంలో ఉన్న సవాళ్లను మరియు వాటిని అధిగమించడానికి కావాల్సిన నూతన ఆవిష్కరణల గురించి వివరించారు. పరిశ్రమలకు మరియు గృహ అవసరాలకు విద్యుత్తు చాలా అవసరమైనదని మరియు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కు ఎల్లప్పుడు మెరుగైన ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు. అనంతరం ముఖ్యఅతిథి నగేష్ కుమార్ ని చైర్మన్ రత్నాకర్ మరియు ప్రిన్సిపాల్ వైకుంఠ రావు సాలువాతో ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఈశ్వర రావు గారు అకడమిక్ కోఆర్డినేటర్ కృష్ణ నాగ్ గారు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


# సమీకృత రిజిస్టరు అమలు చేయాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న సేవలు, వారి ఆరోగ్యం నిరంతర పర్యవేక్షణకు సమీకృత రిజిస్టరు అన్ని పి.హెచ్.సి.లలో అమలు చేయాలని జిల్లా కలెక్టరు ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ఆర్.ఎం.పి. వైద్యులు సేవలందించకూడదని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలోజిల్లా కలెక్టరు ఎ. శ్యామ్ ప్రసాద్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, కమ్యూనిటీ హెల్త్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు ఎ. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యసేవలు, నిరంతర పర్యవేక్షణ అందించుట ద్వారా మాతృత్వ మరణాలు నివారించవచ్చునని, అందుకుగాను కొత్తగా రూపొందించిన సమీకృత రిజిస్టరు జిల్లాలో గల అన్ని పి.హెచ్.సి.ల పరిధిలో అమలు చేయాలని, అందుకు గాను ప్రణాళిక ప్రకారం సిబ్బందికి శిక్షణ అందించాలని తెలిపారు. పి.హెచ్.సి.ల వారీగా వివరాలు తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో ఎ.ఎన్.ఎం గాని, ఆశా వర్కరుగాని, కమ్యూనిటీ హెల్త్ వర్కరుగాని ఉండే విధంగా చర్యలుతీసుకోవాలని



జిల్లా కలెక్టరు తెలిపారు. కొండ శివారు గ్రామాలలో గల గర్భిణులను ముందుగా గర్భిణీ వసతి గృహాలకు తరలించాలన్నారు. ప్రసవ సమయాన్ని ఖచ్చితంగా అంచనా వేయుటకు గర్భధారణ తేదీ నమోదు చేయాలన్నారు. రక్తహీనతను సమర్ధవంతంగా నివారించుటకు గర్భిణిలకు అందిస్తున్న పౌష్టికాహారం, పాలు రోజువారీ మోతాదులో తీసుకునేలా పర్యవేక్షణచేయాలని తెలిపారు. హైరిస్కు కేసులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో అవసరమైన చోట్ల అల్ట్రా సౌండ్ స్కానింగు ఏర్పాటుకు ప్రతిపాదనలు అందజేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. బాల్యవివాహాలు, చిన్న వయస్సులో గర్భధారణ నివారించుటకు చట్టపరమైన చర్యలతో పాటు గ్రామాలలో గ్రామ పెద్దలతో సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బాలికలు వ్యక్తగత పరిశుభ్రతకు శానిటరీ నాప్ కిన్స్ వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రులకు దూరంగా ఉండే గ్రామాలప్రజలకు వైద్య సేవలందించుటకు తాత్కాలిక వసతిసమకూర్చుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్.ఎం .పి. లందించే వైద్యసేవలపై పర్యవేక్షణ చేయాలని, తప్పుడు వైద్యం చేసి ప్రాణాపాయం కలిగిస్తే బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీచేసారు. మోనటరింగు యూనిట్ ఇంచార్జి డా. కె.వి.హర్ష గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న సేవలు, వారి ఆరోగ్యం నిరంతర పర్యవేక్షణకు ప్రస్తుతం ఉపయోగిస్తున్న పలు రిజిస్టర్ల స్థానంలో కొత్తగా రూపొందించిన సమీకృత రిజిస్టరు పని తీరు ను జిల్లా కలెక్టరుకు వివరించారు. కొమరాడ, కె.ఎల్.పురం, తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రయోగాత్మకంగా అమలు చేసిన వివరాలు తెలియజేసారు. చక్కని పనితీరు కనపరచిన కమ్యూనిటీ హెల్త్ అధికారులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఒ శివకుమార్, డి.ఎం.ఒ. డా.జగన్, డిఐఒ డా.నారాయణరావు, కమ్యూనిటీ హెల్త్ అధికారులు హాజరయ్యారు.

# జీవీఎంసీలో ఘనంగా కనకదుర్గమ్మ జాతర



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఆవరణలో కొలువైన శ్రీ శ్రీ శ్రీ కనక దుర్గమ్మ వారి వార్షిక మహోత్సవం జీవీఎంసీ ఉద్యోగులు ఘనంగా మంగళ వారం నిర్వహించారు. ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించి భజనలు, కోలాటం, గరిక , డ్రమ్స్ తో ఆకర్షణయంగా అమ్మవారి మహోత్సవం కొనసాగింది. ఈ మహోత్సవ కార్యక్రమంలో కనక దుర్గ అమ్మవారిని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఓమ్మి సురేష్ , ఎం. వి. జగన్నాథ రావు, కే. పోలరాజు, ఎం. పోలారావు, జి. ప్రసన్న, కే. భాస్కర్, సంపత్ మధు మరియు జీవీఎంసీ ఉద్యోగులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు భక్తులకు అందించారు.

# గత ప్రభుత్వ అక్రమ కేసులు రద్దు చేయాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపిజీఈఏ) నూతన రాష్ట్ర అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న కే.ఆర్. సూర్య నారాయణ మీద గత వైసిపి ప్రభుత్వ హయాం లో పెట్టిన అక్రమ కేసులు రద్దు చేయాలని ఆ సంఘసిటీ అధ్యక్షుడు డి.రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపి జీ ఈ ఏ) తరపున నూతనముగా ఎన్నిక అయిన విశాఖపట్నం సిటీ యూనిట్ సభ్యుల మీడియా సమావేశం నిర్వహించారు. సిటీ అధ్యక్షుడు డి.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత నెల 11 న జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగిందన్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా కే ఆర్ సూర్యనారాయణ వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈయన మీద గత వైసిపి ప్రభుత్వ హయాంలో అక్రమ కేసులు పెట్టారన్నారు. ఈ కేసులు రద్దు చేయాలని ప్రస్తుత టిడిపి ప్రభుత్వాన్ని కోరారు. తమ రాష్ట్ర, జిల్లా సంఘం ఆదేశాలు ప్రకారమే పని చేస్తామన్నారు. ఏఎస్ఆర్ జిల్లా అధ్యక్షుడు ఎస్.వీ రమణ మాట్లాడుతూ తమ సంఘం ప్రభుత్వాలకు భజన కాదు బాధ్యతతో పని చేస్తామన్నారు. రాజకీయ పార్టీలతో కాదు ప్రభుత్వంతో కలిసి చిత్తశుద్ధితో పని చేస్తామన్నారు. గత ప్రభుత్వం తమకు తెలియకుండా జీపీఎఫ్ సొమ్ము ఇతర అవసరాలకు వాడుకుందన్నారు. డిఎ, టిఎ బకాయిలు చెల్లించలేదన్నారు. ఈ డిమాండ్ల సాధనకు గవర్నర్ ను కలిశారన్న కారణంగా తమ రాష్ట్ర అధ్యక్షుడు సూర్య నారాయణ మీద తప్పుడు కేసులు పెట్టారని గుర్తు చేశారు. దీనికి కారణమైన సజ్జాల రామ కృష్ణ రెడ్డి, మాజీ సీ ఎస్. జవహర్ రెడ్డి మీద జుడీషియల్ ప్రివ్యూ కమిషన్ వేయాలని కోరారు. జిల్లా డివిజన్ అధ్యక్షుడు రమణ మాట్లాడుతూ ఉద్యోగ సంఘాల నేతలు ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. అతని మీద గత ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణి అవలంభించిందని ఆరోపించారు. వాణిజ్య పన్నుల శాఖలో కొందరు అధికారులు లబ్ధి కోసం పునర్వ్యవస్థీకరణ అమలు చేశారన్నారు. దీంతో రాష్ట్రంలో 1500 పోస్టులు రద్దు అయ్యాయన్నారు. ఉపాధ్యక్షురాలు సుచరిత మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు రోడ్డెక్కి ఉద్యమాలు చేయాల్సి వచ్చిందని విచారం వ్యక్తం చేశారు. సంఘం అనకాపల్లి అధ్యక్షుడు బాబురావు మాట్లాడుతూ, అక్రమ కేసులు వెంటనే రద్దు చేయాలని కోరారు.

ఈ ఎన్నికల్లో కార్యదర్శి డి.వి.ఎస్.ఎన్ రాజు, కోశాధికారి డి.హరగోపాల్, ఉపాధ్యక్షుడు కే. వెంకట రావు, ఎం.అమర్నాథ్, బీ.సుచరిత నితాల్, సి.గణేష్ మారుతి, ఐ. గోపీ కృష్ణ, సంయుక్త కార్యదర్శిలుగా పీ.వెంకటేష్, బీ.ప్రసాద్, ఎస్. దిలీప్ కుమార్, కే.రోహిణి కుమార్, ఎస్.భాను రేఖ, బీ.సతీష్ కుమార్ ఎన్నికయ్యారని తెలిపారు.

# సినిమా



## డబుల్ ఇస్మార్ట్.. మార్ ముంతా చోడ్ చింతా..




ఉస్తాద్ రామ్ పోతినేని మరియు డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ కలయికలో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' అప్పట్లో ఏ స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేసిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక సినిమా మ్యూజికల్ గా కూడా హిట్ అయిన సంగతి అందరికీ తెలిసిందే. ఇక ఇప్పుడు మళ్ళీ అదే కాంబినేషన్‌లో వస్తున్న డబుల్ ఇస్మార్ట్' కూడా అదే రీతిలో హిట్ అవుతుందని అనిపిస్తోంది. మణిశర్మ సంగీతం అందించిన ఈ చిత్రం విడుదలకు ముందే పాటలు చార్ట్ బస్టర్లుగా నిలుస్తున్నాయి. 'డబుల్ ఇస్మార్ట్'లోని మొదటి సింగిల్ 'స్టెప్పా మార్' విడుదలైనప్పుడు సాలిడ్ రెస్పాన్స్ పొందింది. తాజాగా, ఈ చిత్రంలోని రెండవ సింగిల్ 'మార్ ముంతా చోడ్ చింతా' విడుదలైంది. కాసర్ల శ్యామ్ రాసిన ఈ పాటకు హైదరాబాదీ స్లాంగ్ చక్కగా ఉపయోగించారు. ఈ దేశీ పార్టీ నెంబర్‌కు మనీ శర్మ సరికొత్త నేటివ్ ఫోక్ ఫ్లేవర్ ఇచ్చారు. పాటలోని బీట్‌లు చాలా ఎనర్జెటిక్‌గా ఉన్నాయి. రాహుల్ సిప్లిగంజ్, ధనుంజయ సీపన, కీర్తన శర్మ త్రయం ఈ పాటకు గానం అంధించగా, వారి వాయిస్‌లు పాట ఎనర్జీకి అద్భుతంగా సరిపోయాయి. రామ్ పోతినేని ఎనర్జీ మరొక లెవెల్‌లో ఉంది. అతని డాన్స్‌లు చూస్తుంటే విజిల్స్ వేసేలా ఉంది. ఈసారి మరింత హై వోల్టేజ్ వైబ్ ఇవ్వనున్నట్లు అర్థమవుతుంది. ఇక కవ్యా థాపర్ రామ్‌తో కలిసి చిందులు వేసిన విధానం పాటకు గ్లామర్‌ను తెచ్చాయి. ఈ పాట చక్కగా సెట్‌లపై చిత్తురించారు. ఈ పాట మాస్ పార్టీలలో ప్రధాన ఎంపికగా నిలుస్తుంది అనడంలో సందేహం లేదు. పూరి జగన్నాథ్ మరియు ఛార్మీ కౌర్ నిర్మాణంలో పూరి కనెక్ట్స్ బ్యానర్ పై తెరకెక్కుతున్న ఈ చిత్రంలో సంజయ్ దత్ పవర్ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. కవ్యా థాపర్ రామ్ కు జోడీగా నటిస్తున్నారు. శ్యామ్ కె నాయుడు మరియు జియానీ జియానెల్లి సినిమాటోగ్రఫీ అందించారు. ఈ చిత్రం పాన్ ఇండియా రేంజ్ లో ఆగస్టు 15 న విడుదల కానుంది. 'డబుల్ ఇస్మార్ట్'లో రామ్, కవ్యా థాపర్, సంజయ్ దత్ వంటి ప్రముఖులు నటిస్తుండటంతో ఈ సినిమా పట్ల భారీ అంచనాలు ఉన్నాయి. 'మార్ ముంతా చోడ్ చింతా' పాటతో ఈ అంచనాలు మరింత పెరిగాయి. మరి సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులను అందుకుంటుందో చూడాలి.

## సిల్వర్ ఫ్రాకులో శ్రీయ గుండె గుభేల్



సిల్వర్ బ్లౌజులో గుండె గుభేల్మనిపిస్తోంది. వరుసగా డిజైనర్ గౌనుల్లో ఈ సీనియర్ నటి అందచందాలు హృదయాలను గెలుచుకుంటున్నాయి. ఇప్పటికింకా నా వయసు నిండా పదహారే! అనే రేంజులో కనిపిస్తోంది ఈ బ్యూటీ. అయితే సదరు బ్యూటీ వయసు ఎంతో తెలిస్తే షాక్ తినకుండా ఉండలేరు. ఇంతకీ ఈ బ్యూటీ వయసు ఎంత? అంటే.. అక్షరాలా నలభై ఒకటి. ఇంత లేట్ వయసులోను శ్రీయ తనదైన అందం రూపలావణ్యంతో మతులు చెడగొడుతోంది. ఈ వేషధారణ చూడగానే అభిమానులు రెచ్చిపోతున్నారు. 41 వయసులో ఉన్నా ఇంకా శ్రీయలో టీనేజీ వైబ్స్ మిస్ కావడం లేదని కితాబిచ్చేస్తున్నారు. అందమైన చిరునవ్వు.. చేప కళ్లతో గుండెల్ని గిల్లేస్తోందని కూడా అభిమానులు పొగిడేస్తున్నారు. తాజా ఫోటోషూట్ లో రకరకాల డిజైనర్ గౌనుల్లో శ్రీయ ఎంతో అందంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్‌గా మారుతోంది. 2001లో సినీ అరంగేట్రం చేసినప్పటి నుండి సౌత్ - నార్త్ రెండు పరిశ్రమల్లోను సుపరిచితురాలిగా మారిన శ్రీయ విదేశీ క్రీడాకారుడు ఆండ్రీ కోశ్చీవ్‌ని పెళ్లాడిన సంగతి తెలిసిందే. పెళ్లయి బిడ్డకు జన్మనిచ్చినప్పటికీ ఈ రోజు కూడా తనపై ప్రశ్నార్థకమైన చూపుల తాకిడిని అనుభవిస్తున్నట్లు జాతీయ మీడియా ఇంటర్వ్యూలో వెల్లడించింది. పరిశ్రమలోని మహిళా నటీనటులను పనికిమాలిన వ్యక్తులుగా భావిస్తారా? అనే ప్రశ్నకు శ్రీయ సమాధానం ఇచ్చింది. అన్ని సమయాల్లో ఇలానే జరుగుతుందని శ్రీయ చెప్పింది. నాకు ఇలానే అనిపిస్తుంది. అందుకే నేను నా పాత స్నేహితులను ఇష్టపడుతాను.. తిరిగి వారితోనే నాణ్యమైన సమయాన్ని గడుపుతాను.. అని తెలిపింది. శ్రియా శరణ్ ప్రస్తుతం తన తదుపరి సిరీస్ షోటైమ్ విడుదల కోసం ఎదురుచూస్తోంది. ఈ సిరీస్ కోసం ఎంపిక చేసుకున్న కథాంశం సినీపరిశ్రమ నేపథ్యంలో ఆద్యంతం రక్తి కట్టించేదే. ఇక్కడ అబద్ధాలు, మోసం, అధికారం, స్టార్‌డమ్ సహా చిత్ర పరిశ్రమలో తెరవెనుక వ్యవహారాలపై తెరకెక్కిన వెబ్ సిరీస్ ఇది అని శ్రీయ తెలిపింది. తాను డేటింగ్ వ్యవహారాల గురించి నిజం ఎప్పుడూ చెప్పలేదని శ్రీయ అంది. నేను చాలా అబద్ధాలు చెప్పాను. నేను ఎవరితోనైనా డేటింగ్ చేస్తుంటే మీడియాతో అతడు కేవలం స్నేహితుడు మాత్రమే అని చెప్పాను. నేను డేటింగ్ చేస్తున్న ఎవరినీ ఎప్పుడూ అంగీకరించలేదు. నేనెప్పుడూ చూడను అని తెలిసినా కూడా సినిమా నాకు నచ్చిందని కూడా చెప్పిన సందర్భాలున్నాయి..అని తెలిపింది. ఇలాంటి అబద్ధాలు చాలా భయంకరమైనవి అని కూడా అంది. ఎప్పుడైనా నేను నాకు నచ్చింది చేస్తాను.. పరిశ్రమ ఎలా గ్రహిస్తుంది..? ఇతరులు మమ్మల్ని ఎలా చూస్తారు? అనేది వారి సమస్య.. మనది కాదు! అని కూడా శ్రీయ వ్యాఖ్యానించింది. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ లో షో టైమ్ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. మిహిర్ దేశాయ్ - సుమిత్ రాయ్ సంయుక్తగా దీనిని రూపొందించారు. మిహిర్ - అర్చిత్ కుమార్ దర్శకత్వం వహించారు. కరణ్ జోహార్ సమర్పించారు. ఇమ్రాన్ హష్మీ, రాజీవ్ ఖండేల్వాల్, మౌని రాయ్, నసీరుద్దీన్ షా, మహిమా మక్వానా కూడా కీలక పాత్రల్లో నటించారు. ఇది మార్చి 8న ప్రీమియర్‌గా ప్రదర్శితం కానుంది.

## డ్యూయల్ రోల్ లో నాగచైతన్య?

యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య కెరీర్ ప్రారంభం నుంచీ డిఫెరెంట్ జోనర్స్, వైవిధ్యమైన సినిమాలను ట్రై చేస్తూ వస్తున్నారు. 'దూత' వెబ్ సిరీస్ సక్సెస్ తో మళ్లీ ఫామ్ లోకి వచ్చిన చైతూ.. ప్రస్తుతం 'తండేల్' సినిమాతో బిజీగా ఉన్నారు. దీని తర్వాత 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ వర్మ దండుతో సినిమా చేయడానికి పచ్చజెండా ఊపినట్లుగా వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రాకముందే, ఈ మూవీలో చై పాత్ర గురించి ఓ ఆసక్తికరమైన న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. 'విరూపాక్ష' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన కార్తీక్ దండు.. అదే తరహాలో ఇప్పుడు నాగచైతన్య కోసం ఓ విభిన్నమైన మిస్టిక్ థ్రిల్లర్ కథను సిద్ధం చేసినట్లుగా తెలుస్తోంది. ఇందులో చైతూ డ్యూయల్ రోల్ లో కనిపిస్తారని టాక్ వినిపిస్తోంది. అక్కినేని వారసుడు తన కెరీర్ లో ఇప్పటి వరకూ ద్విపాత్రాభినయం చేయలేదు. శ్రీనివాస రెడ్డి దర్శకత్వంలో 'హలో బ్రదర్' రీమేక్ కార్యరూపం దాల్చుంటే, చైతన్య డబుల్ రోల్ లో కనిపించేవారు. కానీ అది చర్చల దశలోనే ఆగిపోయింది. ఇన్నాళ్లకు కార్తీక్ దండు సినిమాలో రెండు పాత్రలు పోషించడానికి రెడీ అయినట్లుగా చెప్పుకుంటున్నారు. థ్రిల్లర్ స్టోరీలతో నాగచైతన్య ఎంతగా ప్రభావం చూపిస్తారో విక్రమ్ కె. కుమార్ తో చేసిన 'దూత' వెబ్ సిరీస్ చాటి చెప్పింది. కార్తీక్ సినిమాతో మరోసారి ఆడియన్స్ ను థ్రిల్ చేయడానికి వస్తున్నారు. దీంట్లో లవ్ స్టోరీ కూడా కీలకంగా ఉంటుందని అంటున్నారు. అందుకే చైతూకి జోడీగా స్టార్ హీరోయిన్ పూజా హెగ్డేను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. 2014లో 'ఒక లైలా కోసం' సినిమాలో తొలిసారిగా వీరిద్దరూ జంటగా నటించారు. దాదాపు పదేళ్ల తర్వాత మళ్ళీ స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారని సినీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. గతంలో నాగ చైతన్యతో 'దోచేయ్' సినిమాని నిర్మించిన బివిఎస్ఎస్ఎన్ ప్రసాద్.. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మించనున్నట్టు సమాచారం. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు చకచకా సాగుతున్నట్టు తెలుస్తోంది. త్వరలోనే ఈ సినిమాని అఫీషియల్ గా అనౌన్స్ చేసి సెప్టెంబర్ లేదా అక్టోబర్ లో సెట్స్ మీదకు తీసుకెళ్తారని.. నవంబర్ లో చై బర్త్ డే నాటికి ఫస్ట్ లుక్ రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారని టాక్. త్వరలోనే వీటన్నింటిపై మేకర్స్ క్లారిటీ ఇస్తారేమో చూడాలి. ఇక



'తండేల్' విషయానికొస్తే, చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇది కోస్టల్ బ్యాక్ డ్రాప్ లో రూపొందే సర్వైవల్ యాక్షన్ థ్రిల్లర్. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్నారు. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అల్లు అరవింద్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. దీంట్లో నాగచైతన్య సరసన సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తోంది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం సమకూరుస్తున్నారు. ఆల్రెడీ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. చైతూ తన కెరీర్ లోనే తొలిసారిగా గుబురు గడ్డంతో మాస్ రస్టిక్ అవతార్ లో ఆకట్టుకున్నారు. ఈ చిత్రాన్ని 2024 డిసెంబర్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## దేవర - పుష్ప 2: అక్కడ బెస్ట్ డీల్స్!





టాలీవుడ్ లో స్టార్ హీరోల నుంచి మేగ్జిమమ్ పాన్ ఇండియా సినిమాలే వస్తున్నాయి. అందరూ యూనివర్సల్ కథల పైనే ఫోకస్ చేశారు. వీటి ద్వారా తమ మార్కెట్‌ని మరింత విస్తృతం చేసుకుంటున్నారు. కంటెంట్ బాగుంటే ఆటోమేటిక్‌గా ఆదరణ లభిస్తుంది. దాంతో మార్కెట్ కూడా పెరుగుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని యూనివర్సల్‌గా అందరికి చేరువ అయ్యే మాస్ కథలకి స్టార్స్ పెద్దపీట వేస్తున్నారు. ఒకప్పుడు రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు చేసిన మన హీరోలు ఇప్పుడు మొత్తం సీరియస్ కథలనే ట్రై చేస్తున్నారు. మన స్టార్ హీరోలకి కర్ణాటకలో మంచి ఆదరణ ఉంది. ఈ కారణంగా అక్కడి డిస్ట్రిబ్యూటర్స్ తెలుగు సినిమాల కర్ణాటక రైట్స్‌ని సాలిడ్ ధరకి కోనేసేవారు. ఇప్పుడు అన్ని భాషలకి సంబంధించిన రైట్స్ కావడం ఇంకా ఎక్కువ ధరకి కర్ణాటక రైట్స్ అమ్ముడవుతున్నాయి. నెక్స్ట్ టాలీవుడ్‌లో ఇద్దరు స్టార్ హీరోల నుంచి రాబోయే పాన్ ఇండియా సినిమాల కర్ణాటక రైట్స్ చూసుకుంటే టాప్ లో పుష్ప ది రూల్ మూవీ ఉంది. ఈ సినిమా అన్ని భాషలకి సంబంధించిన కర్ణాటక రైట్స్ 32 కోట్లకి అమ్ముడయ్యాయి. ఐకాన్ స్టార్ కెరియర్ లోనే ఇది హైయెస్ట్ డీల్. కర్ణాటకలో ఆంధ్రా సరిహద్దులో తెలుగు ప్రజలు ఎక్కువగా ఉంటారు. అక్కడ తెలుగు వెర్షన్ రిలీజ్ చేస్తారు. అలాగే తమిళనాడు బోర్డర్‌లో తమిళ్ ఆడియన్స్‌ని దృష్టిలో ఉంచుకొని ఆ వెర్షన్ రిలీజ్ చేయనున్నారు. బెంగుళూరు, హిందీ జనాలు కూడా విపరీతంగా ఉంటారు. మిగిలిన స్టేట్ మొత్తం కన్నడ, కేరళ బోర్డర్ లో మలయాళీ వెర్షన్స్ రిలీజ్ అవుతాయంట.నెక్స్ట్ ఎన్టీఆర్ సినిమాలకి కర్ణాటకలో మంచి ఆదరణ ఉంటుంది. అందుకే దేవర పార్ట్ 1, దేవర స్ట్రోమ్ సినిమాలకి సంబంధించిన రైట్స్ డీల్ 25 కోట్లకి సెట్ అయ్యిందంట. మొదటి నుంచి దేవరకు అక్కడ మంచి డిమాండ్ ఉంది.

కన్నడ ఆడియెన్స్ అక్కడ ఎన్టీఆర్‌ను లోకల్ హీరోగానే ప్రేమి స్తారు. అందుకే దేవర హక్కుల కోసం డిస్ట్రిబ్యూటర్స్ ఎక్కువగా ఆసక్తి చూపించారు. ఇక దేవర పార్ట్ 1 సెప్టెంబర్ 27న రిలీజ్ అవుతోంది. ఇక పుష్ప ది రూల్ మూవీ డిసెంబర్ 6న ప్రేక్షకుల ముందుకి వస్తుంది. పుష్ప మూవీ కన్నడనాట మంచి సక్సెస్ అందుకుం ది. ఈ కారణంగానే భారీ ధరకి పుష్ప ది రూల్ రైట్స్‌ని కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది.

## చిరు 'డాడీ' కూతురు అందంతో...!



పది, పదిహేను సంవత్సరాల క్రితం సినిమాల్లో చిన్న అమ్మాయిగా కనిపించిన వారు ఒక్కసారిగా సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేస్తూ, స్కిన్ షో చేస్తూ నెటిజన్స్ ను సర్‌ప్రైజ్ చేస్తున్నారు. ఆ సినిమాలో గింత ఉండేది ఇప్పుడు ఏంటి ఇంత అయ్యింది అంటూ చాలా మంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఇప్పుడు అనుష్క మల్హోత్ర ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఈ అమ్మాయి ఫోటోలను తెలుగు ప్రేక్షకులు చూసి షాక్ అవుతున్నాయి. ఎందుకంటే దాదాపు ఇరవై ఏళ్ల క్రితం ఈ అమ్మాయి మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన డాడీ సినిమాలో నటించింది. చిరంజీవి కూతురుగా అనుష్క మల్హోత్రా ఆ సినిమాలో నటించింది. చిరు, ఆ పాప మధ్య ఉండే బాండింగ్, ఇక గుమ్మాడి అనే పాట ఇప్పటికి కూడా తెలుగు ప్రేక్షకులు మరచిపోలేరు. ఈతరం ప్రేక్షకులు కూడా సినిమాలో డాడీ సినిమాను చూసి మురిసి పోతూ ఉంటారు. ఆ సినిమాలో చిరంజీవి కూతురుగా నటించిన అనుష్క మల్హోత్రా ఇప్పుడు పెద్ద అమ్మాయి అయ్యింది. పాతిక ఏళ్ల పడుచు అమ్మాయిగా అనుష్క మల్హోత్ర అందాల ఫోటోలను షేర్ చేస్తూ ఉంది. నెట్టింట ఈమె ఈ మధ్య కాలంలోనే అడుగు పెట్టింది. తక్కువ సమయంలోనే భారీ మొత్తంలో ఫాలో వర్స్‌ను సొంతం చేసుకుంది. తెలుగు ప్రేక్షకుల్లో మెల్ల మెల్లగా ఈమె గురించి తెలిసి, డాడీ కూతురు ఇంత అయ్యిందా అంటూ ఈమె సోషల్ మీడియా పేజ్‌ని ఫాలో కొట్టడం మొదలు పెడుతున్నారు. భవిష్యత్తులో అనుష్క మల్హోత్ర సినిమాల్లో అడుగుపెట్టి, టాలీవుడ్ సినిమాల్లో కూడా నటించాలని కొందరు ఆశిస్తున్నారు. మరి అది అయ్యేనా అనేది కాలమే నిర్ణయించాలి.

# ఎర్రమట్టి దిబ్బలను మింగేసారు

## చరిత్ర ఆనవాళ్లు కూడా మిగల్చని భూ బకాసురులు
## స్పందించిన ముఖ్యమంత్రి కార్యాలయం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రకృతి అందాలకు నిలయం, చారిత్రిక, పర్యాటక ప్రదేశం గా గుర్తింపు పొందిన దేశం లో జాతీయ భౌగోళిక వారసత్వ సంపద గా పేరు గడించిన భీమిలి ఎర్రమట్టి దిబ్బలు ప్రపంచ ప్రఖ్యాతి గడించింది. ఆసియా ఖండం లో కేవలం మూడు చోట్ల మాత్రమే ఈ ఎర్రమట్టి దిబ్బలు ఉన్నాయి. 1) శ్రీలంక లో 2).తమిళనాడు రాష్ట్రం లో ఇక మూడవది విశాఖ జిల్లా భీమిలి బీచ్ రోడ్ కు అనుకొనిసుమారు 15 కిలోమీటర్ల పరిధిలో సుమారు 3వేల ఎకరాల్లో విస్తరించి ప్రకృతి అందాలకు నిలయం గా భీమిలి ఎర్రమట్టి దిబ్బలు ప్రసిద్ధి గాంచింది. అయితే గత ప్రభుత్వం అరాచకాలు భూ కబ్జాలు, భూ దోపిడీ ల పుణ్యమా అంటూ నేడు ఎర్రమట్టి దిబ్బలు పూర్తిగా విధ్వసం కు గురయింది. ఫలితం గా వేలాది ఎకరాల విస్తీర్ణం లో వ్యాపించిన ఎర్రమట్టి దిబ్బలు నేడు కేవలం 120 ఎకరాలకే అప్పటి వైసీపీ ప్రభుత్వం పరిమితం చేసినట్లు పర్యావరణ వేత్తలు అంటున్నారు.1982 లో ఎర్రమట్టి దిబ్బలవద్ద భీమిలి ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ తమకు స్థలం కేటాయించాలని కోరగా అప్పట్లో ప్రభుత్వం వారికి సుమారు 375ఎకరా లను కేటాయించారు. అయితే భౌగోలిక సర్వే ప్రకారం మరలా ఇచ్చిన భూమిలో సుమారు 91 ఎకరాలు భౌగోళిక వారసత్వ సంపద గా గుర్తించి 90ఎకరాలు వెనక్కు తీసుకొన్నారని పర్యావరణ వేత్తలు అంటున్నారు.



**చరిత్ర ఆనవాళ్లకు కూడా అందని ఎర్రమట్టి దిబ్బలు:** రాష్ట్రం లో ఎన్నడూ లేనంతగా 2019 లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత విశాఖ జిల్లా లో ఒక్క సముద్రం లో తప్పించి కొండలు, గుట్టలు, చివరకు చారిత్రిక, పర్యాటక భూములు కూడా ఆక్రమాణలకు గురయ్యాయని ఇటు పర్యావరణ వేత్తలు, పర్యాటకులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. గతం లో వైసీపీ నుండి విశాఖ ఇంచార్జి గా పనిచేసిన ఎం పి తనకు, తన కుటుంబానికి కూడా లబ్ది చేకూరే విధం గా భూములను ఆక్రమించుకొన్నారని విశాఖ వాసులు ఆరోపిస్తున్నారు. దీనిలో భాగం గా నిర్మాణల కోసం సదరు పెద్ద మనిషి బీచ్ ప్రాంతం అలాగే ఎర్రమట్టి దిబ్బల చదిను పేరిట జేసీబీ లు పొక్లైనర్లు లారీలు ఇలా ఒకటేమిటి మట్టిని ఎత్తి తీసుకెళ్లేందుకు వాటిని వినియోగించి ఆ మట్టని తమవిగా చెప్పుకొంటున్న స్థలాలకోసం వాడుకొన్నారని ఇటు బకాసురాలను నిలువరించి వారు ఆక్రమించికొన్న భూములను తిరిగి వెనుకకు తీసుకొంటామని స్పష్టం చేసారు.

**స్పందించిన ముఖ్యమంత్రి కార్యాలయం :** రాష్ట్ర వ్యాప్తంగా గా ఋషికొండ రాజమహల్ అంశం తో పాటు తాజాగా భీమిలి లో ఎర్రమట్టి దిబ్బల అంశం కూడా ఆందోళన కరం గా మారడం తో ముఖ్యమంత్రి కార్యాలయం స్పందిం చింది. విశాఖ జిల్లా కలెక్టర్ కు సిఎంఓ సూచిస్తుంది తక్షణమే ఎర్రమట్టి దిబ్బల ను పరశీలించి త్వరితగతిన నివేదికను ముఖ్యమంత్రి కార్యాలయం కు పంపాలని సిఎంఓ అధికారులు స్పష్టం చేయడం తో వెంటనే స్పందించిన కలెక్టర్ సంయుక్త కలెక్టర్, ఇతర అధికారులను ఎర్రమట్టి దిబ్బలను పరశీలించాలని ఆదేశించడం తో వారు బుధవారం ఎర్రమట్టి దిబ్బలను సందర్శించారు.

భీమిలి వాసులు, అటు విశాఖ వాసులు అంటున్నారు. ఈ స్థితి లో ఎర్రమట్టి దిబ్బలను తవ్వేస్తుండడం తో గతం లోపర్యావరణ వేత్తలు, ప్రకృతి ప్రేమికులు, ప్రజలు అనేక మంది ఎర్రమట్టి దిబ్బల వద్ద ఆందోళన కూడా చేపట్టారు. ఎన్నికల ప్రచార సమయం లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎర్రమట్టి దిబ్బలను సందర్శించి విస్తుపోయారు. దీనిపై ఆయన స్పందిస్తూ తమ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత తప్పక ఎర్రమట్టి దిబ్బలను పరిరక్షిస్తామని, అలాగే భూ

# సింహగిరి ప్రదక్షిణ... భూ ఫల ప్రదక్షిణతో సమానం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సింహం ఆకారంలో ఉన్న సింహగిరి చుట్టూ ప్రదక్షణ చేస్తే భూమండలం చుట్టూ ప్రదక్షిణ చేసినంత పుణ్యం కలుగుతుందని ఆలయ చరిత్ర చెబుతుందని గంట్ల శ్రీను బాబు అన్నారు.. తొలి ఏకాదశి సందర్భంగా బుధవారం శ్రీను బాబు ఆ సిరి లొలికించే సింహాద్రి నాధుడు ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిత్య కళ్యాణములో పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడు తూ సింహగిరిప్రదక్షిణ చేస్తే భక్తుల సర్వ పాపాలు హరించుకు పోయి వారికి సుఖసంతోషాలు, భోగభాగ్యాలు కలుగుతాయన్నది అప్పన్న భక్తుల అపార నమ్మక మన్నారు. ఈ నేపథ్యం లోనే ఈ నెల 20న శనివారం సింహగిరి ప్రదక్షిణ ఉత్సవము అత్యంత వైభవం గా జరగనుందన్నారు. ఆరోజు సాయంత్రం నాలుగు గంటలకు కొండ దిగని తొలిపావంచ వద్ద అప్పన్న పుష్పరధం బయలు దేరుతుందని చెప్పారు. భక్తులంతా కొండ దిగువన తొలిపా వంచ వద్ద కొబ్బరికాయ కొట్టి కాలినడకన తమ గిరి ప్రదక్షిణ ప్రారంభిస్తారన్నారు. అక్కడ నుంచి



పాత అడవివరం ముడసర్లోవ, హనుమంతు వాక జంక్షన్, పాత వెంకోజీ పాలెం చేరుకొని అక్కడ సాగర తీరంలో పుణ్య స్నానాలు ఆచరిస్తార న్నారు.. అనంతరం అప్పు ఘర్, ఇసుకతోట, సీతమ్మధార, మాధవధార గోపాలపట్నం మీదుగా తిరిగి సింహాచలం తొలిపావంచవద్దకు చేరుకొని కొబ్బరి కాయలు కొట్టి తమ దీక్షలను పూర్తి చేస్తారన్నారు. అనంతరం సిరిలొలికించే సింహాద్రినాథుడును భక్తులు దర్శించు కోవడం జరుగుతుందన్నారు.ఇక ఆషాడ పౌర్ణమి సందర్భంగా ఆఖరి విడత చందన సమర్పణ ఈనెల 21న జరగనుండడంతో భారీగా భక్తులు తరలిరానున్నారన్నారు.ఇందుకు సంబంధించి ఆలయ వర్గాలు, జిల్లా అధికార యంత్రాంగం చేస్తున్న ఏర్పాట్లు ఎంతో అభినందనీయమన్నారు. గతము లో వేల సంఖ్య లో వచ్చే భక్తులు నేడు లక్షల్లోకి చేరిందని అందుకు తగ్గట్లుగానే. ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీనుబాబు ఆకాంక్షించారు.

**ఏకాదశి కి పోటెత్తిన భక్తులు**

ఇదిలా ఉండగా బుధవారం తొలి ఏకాదశి సందర్భంగా సింహగిరి భక్తులతో పోటెత్తి స్వామి దర్శనం కోసం భారీ గా భక్తులు తరలి వచ్చారు.. ఒడిస్సా దాసుడు బృందం ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. సింహాద్రి నాధుడును వీరు వివిధ రకాల పుష్పములు, పండ్లు సమర్పించారు.. సింహాద్రి నాధుడు దర్శనం అనంతరం దాసుడు ఆశీస్సులు గంట్ల శ్రీను బాబు తీసుకున్నారు.అనంతరం చందనం అరగదీత కార్యక్రమం లో శ్రీనుబాబు పాల్గొన్నారు.. కొంత సేపు శ్రీ గంధం అరగతీశారు.

# వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగకి సన్మానం

**కడప, (విశాఖ సమాచారమ్):** వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు రామన్ రెడ్డి జాతీయ కార్యదర్శి కాంప్లెక్స్ ఓపెనింగ్ సందర్భంగా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా రావడం జరిగినది వికలాంగులు ఇబ్రాయిల్ సమస్యలు తెలుసుకుని వికలాంగులకు పింఛన్ 6000 పెంచినందుకు అలాగే వృద్ధులు వితంతువులు, హిజ్రాలకు 4000, మంచానికి పరిమితమైన వికలాంగులకు 10000, 15000 ఇస్తున్నారు ఈ ప్రభుత్వం గతంలో ఎన్నో ఉద్యమాలు చేసిన ఫలితంగా అన్నగారు ఎన్డీఏ కూటమిమద్దతు పలికి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ఈ పింఛన్ పెంపుదల చేయడం అన్నకి దక్కిన కారణంగా పొద్దుటూరులోని కాంప్లెక్స్ నందు వికలాంగుల మందిరం కోర్ కమిటీ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ మండల కమిటీ అందరూ కూడా మందకృష్ణ మాదిగకి సన్మానం చేయడం జరిగినది పాల్గొన్నవారు కోర్ కమిటీ చైర్మన్ ఎల్ గోపాల్ గారు కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందే రాంబాబు రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్నసుబ్బయ్య యాదవ్ గారు జాతీయ కమిటీ రమణయ్య రాష్ట్ర కార్యదర్శి



ఎస్.బి. సుబ్బారావు జిల్లా అధ్యక్షుడు డి.మాతయ్య ప్రొద్దుటూరు గౌరవ అధ్యక్షుడు చలపతి నియోజవర్గ ఇన్చార్జి అబ్దుల్ కాజా మహిళా ప్రధాన కార్యదర్శి లలితమ్మ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు అంకబాబు చిట్టి బాబు కర్నూలు జిల్లా అధ్యక్షుడు సోమన్న మహిళా అధ్యక్షురాలు నాగ శేషమ్మ నగర అధ్యక్షుడు ప్రసాదు మరియు తదురులు పాల్గొన్నారు ఎమ్మార్పీఎస్ ఎన్ఎస్పి ఎం ఈ ఎఫ్ అందరు కూడా జయప్రదం జరిగింది.


ఓం నమో వేంకటేశాయ
శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు
కంచి పరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి వారు
బ్రహ్మర్షి శ్రీశ్రీశ్రీ 1011 బర్నాస్ దాదాజీ
మాస్టర్ సి.వి.వి. గారు
మాస్టర్ ఇ.కె.గారు
మాస్టర్ ఎమ్.ఆర్.ఎల్.రావు గారు
గురుపూర్ణిమ సందర్భముగా పరమ గురువుల దివ్యాశీస్సులతో
శ్రీ వేంకటేశ్వర వ్రతము మరియు శ్రీ వేంకటేశ్వర కళ్యాణము
సమన్వయ సరస్వతి, వాగ్దేవీ వరపుత్ర, వాచస్పతి
"బ్రహ్మ శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ" గారి ఆశీస్సులతో
తేది: 21-7-2024
ఉ: 8 నుండి మ: 1 వరకు శ్రీ వేంకటేశ్వర వ్రత కల్పము
సా: 6 నుండి శ్రీ వేంకటేశ్వర కళ్యాణము
కార్యక్రమముల వివరములు
సాయంత్రం 5 గంటల నుండి స్వామి వారికి
దీపాలంకరణ సేవ
అన్నమాచార్య కృతులతో నృత్య కైంకర్యం
అన్నమయ్య పదనీరాజనం
కార్యక్రమ వేదిక:
భద్రం కమ్యూనిటీ హాల్, సెక్టార్-6,
ఎం.వి.పి.కోలని, విశాఖపట్టణం.
ఋషిపీఠం
సత్సంగం శాఖ, విశాఖపట్టణం
ఇట్లు
శ్రీమతి కందాళ అరుణ గాయత్రి
సెల్: 9160885953
ఆహ్వాన సంఘం
శ్రీ డి.శ్రీనివాస్
శ్రీ వి.వి.ఆదినారాయణ మూర్తి
శ్రీ బి. కామేశ్వర రావు & శ్రీమతి సుజాత
శ్రీ కొటారి ఆనంద్ & శ్రీమతి సునీత
శ్రీవారి భక్తులకు ఉదయము, సాయంత్రము స్వామివారి అన్నప్రసాద వితరణ జరుగును.
ఈ భగవత్ కార్యక్రమంలో పాల్గొని గురుకృపకు, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి విశేషానుగ్రహమునకు పాత్రులుకండి.



శ్రీ గురుభ్యో నమః
సద్గురువులు బ్ర॥శ్రీ॥ సుసరాపు దుర్గా ప్రసాదశర్మ గారి ఆశీస్సులతో
వందే గురు పదద్వందఅవాజ్మానసు గోచరం
రక్త శుక్ల ప్రభామిశ్ర మతర్క్యం త్రైపురం మహః
శ్లో: భజే శ్రీచక్ర రాజస్థాం దక్షిణోత్తరయో సదా॥
శ్యామా వార్తాళీ సంసేవ్యాం॥ లలితాంబాం చతుర్భుజాం॥
శ్రీ రాజరాజేశ్వరీ దేవీ పీఠం
సొండి వీధి, చావర గ్రామం, మెళియాపుట్టి మండలం, శ్రీకాకుళం జిల్లా - 532216
తేది 21-07-2024 ఆదివారం
శ్రీ గురు పౌర్ణమీ (వ్యాస పౌర్ణమీ)
ఆహ్వానము
మహాశయులారా!
మన భారతీయ సంప్రదాయ ప్రవర్తకులు, సర్వ పురాణేతిహాస వేద వాఙ్మయకర్తలు జ్ఞానదాతలు, బ్రహ్మవేత్తలు వేదవ్యాస, వాల్మీకి, దత్తాత్రేయ, శంకరాచార్య, కాళిదాసాది మన గురుదేవుల వరకు - ఉన్న గురువులను సంస్మరించుట మన కర్తవ్యము మరియు యీ దినం స్వగురువులకు, గురుతుల్యులగువారికి, తాంబూల ఫల వస్త్ర దక్షిణలతో సంతోషపెట్టి, వారు ఇచ్చిన జ్ఞానబోధను ఆశీస్సులను పొందగోరు చున్నాము.
కార్యక్రమం
స్వస్తిశ్రీ చాంద్రమాన క్రోధి నామసంవత్సర ఆషాఢ శుద్ధ పౌర్ణమీ ఆదివారం అనగా తేది 21-07-2024
ఉదయం గం॥8-00ల నుండి మధ్యాహ్నం గం॥12-00ల వరకు
శ్రీ గురు సంస్మరణం: శ్రీ గురుపాదుకా అర్చన, అభిషేకం, హారతి మరియు సమారాధన
సన్మానాలు-సత్కారాలు:
సన్మాన గ్రహీత:
శ్రీకాకుళం జిల్లా, పాత టెక్కలి గ్రామ వాస్తవ్యులు, నందిగాం గ్రామ పురోహితులు గా పేరుగాంచిన
వేదమూర్తులైన కీ॥శే॥ బ్ర॥శ్రీ॥ రేజేటి వేంకట నరసింహమూర్తి, అమ్మలమ్మ ల సుపుత్రుడుగా
చుట్టు ప్రక్కల పద్దెనిమిది గ్రామాలకు నిత్యము హితము కోరుతూ జ్యోతిష్యంలో ఎం.ఎ., పట్టభద్రుడై,
ఇటు ముహూర్తం, పౌరోహిత్యము నందు, చలనచిత్ర, బుల్లితెర (టీ.వీ.) నటనలోనూ, జాతీయ స్థాయిలో
అనేక నాటక పరిషత్తులలో ఎందరినో మెప్పించి అనేక అవార్డులను తన స్వంతం చేసుకున్న ఆదర్శ మూర్తి,
అజాతశత్రువు, బహుముఖ ప్రజ్ఞాశాలి
వేదమూర్తులైన బ్ర॥శ్రీ రేజేటి నీలకంఠ సత్యనారాయణ మూర్తి శర్మ (బోసుబాబు)
మరియు వారి సతీమణి శ్రీమతి నాగమణి దంపతులకు ఆత్మీయ సత్కారము....
శ్రీ రాజరాజేశ్వరీ దేవీ పీఠంలో
పరసుఖానందనాథదీక్షానామధేయులు
బ్రహ్మశ్రీ వనమాలి వేంకటరమణమూర్తి శర్మ మరియు సోదరులు
శిష్యబృందంచే జరుపుదురు. గాన భక్తులు - ఉపాసకులు - అభిమానులు అందరూ విచ్చేసి శ్రీదేవీ, గురుదేవులను దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి గురుదేవుల యొక్క ఆశీస్సులు పొందగోరుచున్నాము.
సెల్: 8897341776, 9492141776
9492719122
ఇట్లు
శ్రీ రాజరాజేశ్వరీ దేవీ పీఠం
శిష్యబృందం, సొండి వీధి, చావర.



VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188


గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.